ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# ప్రభాత వార్త
సోమవారం 21, ఏప్రిల్ 2025 16 పేజీలు




## ప్రచండ ప్రతాపం చూపిస్తున్న భానుడు

16వ పేజీలో...

తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు స్థిరీకరణ జరిగేలా చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర మండలంలో పర్యటించి రూ.72.33 కోట్ల తో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. తొలుత సిరిపురం సిరిపురం గ్రామంలో 1240 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో రూ. 6.85 కోట్లతో చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు, సిరిపురం గ్రామంలో రూ. 5కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి, రూ.10.31 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మధిర ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటిఐ)భవన నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

మధిర, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

**ఆదర్శవంతమైన నియోజకవర్గంగా మధిరను అభివృద్ధి చేయడమే లక్ష్యం**

**మధిర మండలంలో రూ.72.33 కోట్లతో అభివృద్ధి పనులు భూమి పూజలు**

## చిట్ట చివరి ఆయకట్టుకు.. సాగునీరు



2 లో..

అనంతరం మహాదేవపురం గ్రామంలో సుమారు 952 ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ. 12.14 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన మహాదేవపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. రాయపట్నం గ్రామంలో 1079 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన రాయపట్నం ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మధిర మునిసిపాలిటీ పరిధిలోని అంబారుపేట నుండి ములుగుమాడు వయా నిదానపురం వరకు ఉన్న రహదారిని రూ. 25 కోట్ల అంచనా వ్యయంతో రెండు వరసల రహదారిగా అభివృద్ధి చేయుటకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు ఉపముఖ్యమంత్రి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మధిర మండలం సిరిపురం గ్రామంలో 1240 ఎకరాలకు సాగునీరు అందించే దిశగా వైరా నదిపై 6 కోట్ల 85 లక్షలతో చెక్ డ్యాం



## విహారయాత్రలో.. సీఎం రేవంత్‌రెడ్డి



**సోనియా,రాహుల్ పై ఈడీ కేసుల నమోదు రేవంత్ మౌనవ్రతం అంతర్యమేమిటి**

ఖమ్మం,ప్రభాతవార్త బ్యూరో

కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై ఈడీ కేసులు నమోదు చేస్తే... దేశ వ్యాప్తం గా ఆందోళనలకు ఆపార్టీ హైకామాండ్ పిలుపునివ్వగా సీఎం రేవంత్ రెడ్డి నోరు మెదప కుండా విదేశీ విహార యాత్రలో తిరుగుతున్నారని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఓప్రైవేట్ కార్యక్రమం లో పాల్గొనేందుకు ఆదివారం సాయంత్రం ఖమ్మం వచ్చిన ఆమె, ఎంపీవద్దిరాజు రవిచంద్రతో కలిసి ఆయన క్యాంపు కార్యాలయంలో



2 లో..



2వ పేజీలో...

## ముడి పామాయిల్.. కుళ్లుతున్నది

**పరోక్షంగా రైతుకి భారీ నష్టం**

**ఎఫ్ఎఫ్ఎ పెరిగిపోతే క్రూడాయిల్ అమ్మకాలపై ప్రభావం**

**1500 టన్నులకు పైగా పేరుకున్న నిల్వలు**

**వార్షిక నిర్వహణ సమాయానికందలేదా**

**ఎపి సరుకు క్రషింగ్‌తోనే సమస్య వచ్చిపడిందా**

**90 టన్నుల కెపాసిటీ అందుబాటులో ఉందా లేదా**

**ఆర్‌టిఐ కి కూడా ఫెడరేషన్ స్పందించడంలేదు**

**సమాచారాన్ని ఇవ్వడానికి ఎందుకు జంకుతున్నారు**

అశ్వారావుపేట-ప్రభాతవార్త :

భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంతంలో రెండు పామాయిల్ ఫ్యాక్టరీలుంటే తప్ప.,పనులు జరగవనే ఆలోచనతో అశ్వారావుపేటతో పాటు అప్పారావుపేటలోనూ యూనిట్ పెట్టుకున్నాం. అంటే ఇప్పుడు మన చేతుల్లో గంటకు 120 టన్నులకు పైగా గానుగ ఆడగల ( అప్పారావుపేటలో 90 టన్ను లుండా లేదా అనేది ఇంకా తేలలేదు) మిషనరీ అందుబాటులో ఉన్నప్పటికీ ఇదే అప్పారావుపేట క్యాంపస్‌లో

## గుట్ట గుటకాయస్వాహా

**కోట్ల విలువైన మట్టి దోపిడీ**

**సత్తుపల్లిలో పట్ట పగలే బరి తెగింపు**

**నిజంగా ఇది పట్టా భూమి. కాదా...**

**క్రిమినల్ చర్యలు తప్పవన్న ఆర్డీవో....**



16వ పేజీలో...

## భట్టి ఇలాఖాలో పేట్రేగిపోతున్న ఫైనాన్స్ ఆగడాలు

**బోనకల్, చింతకాని కేంద్రాల్లో ఫైనాన్స్ కంపెనీలు**

**చస్తే చావు లేకపోతే అప్పుకట్టలిసిందే అంటూ వేధింపులు**

**ఆగడాలు భరించలేక ఆత్మహత్య చేసుకుంటూన్న ఎందరో అభాగ్యులు**

చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 20

డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క కంచుకోటగా ఉన్న మధిర నియోజకవర్గం లో మైక్రో ఫైనాన్స్ ఫైవ్ స్టార్ ఫైనాన్స్ కంపెనీలు పుట్టగొడుగుల వెలసి నియోజకవర్గంలో ఆయా మండలాలలో అమాయక మహిళా కుటుంబాల జీవితాలతో చెలగాటం మాడుతూ

9వ పేజీలో...

## విహార యాత్రలో సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధి నాయకత్వం ఈడీ దాడులపై తీవ్రంగా పరిగణించగా సీఎం రేవంత్ రెడ్డి మాత్రం మోనం వహించడం వెనకాల ఉన్న ఆంతర్యం ఏమిటని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఏఒక్కటి అమలు చేయలేదని, కేవలం మాటల గారడీ తో పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తో పాటు ముగ్గురు మంత్రులు ఉండికూడా ,వడగండ్ల వాన ఈదురు గాలుల వల్ల పంటలు దెబ్బతిన్నా రైతాంగాన్ని ఆడుకోలేక పోయారన్నారు. కనీసం పంటలు దెబ్బతిన్నా ప్రాంతాల్లో పరిశీలించి అన్నదాతలకు ఓదార్పు ను ఇవ్వలేక పోయారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి ధాన్యం తడిసి ముద్దయ్యి పోగా, మామిడి తోటల రైతులు తీవ్రంగా నష్ట పోయారని ముఖ్యమంత్రి కి రైతులగోసా పట్టడం లేదన్నారు. జపాన్ పర్యటన లో ఉన్న ముఖ్యమంత్రి అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఏమాత్రం పట్టించుకోకుండావిదేశి యాత్రలు సాగిస్తున్నారని దుయ్యబట్టారు. వర్షాల వల్ల పంటలు దెబ్బ తిన్నా ప్రతి ఎకరానికి రూ. 20 వేలు నష్ట పరిహారం చెల్లించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టు లు రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడం, ప్రజా ఉద్యమాలు చేపట్టడంలో ...ప్రభుత్వాన్ని నిలదీయకపోవడం లో దారుణమని విమర్శించారు. వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలోపార్లమెంటరీ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే లు మదన్ లాల్, మాలోతు కవిత తదితరులు పాల్గొన్నారు.

### పువ్వాడ, ఆర్జేసి ల పరామర్శ

ఇటీవల కాలు ఫ్యాక్చర్ తో అనారోగ్యం పాలైన పువ్వాడ విజయ లక్ష్మి కృ, పువ్వాడ నాగేశ్వరరావు దంపతుల స్వగృహానికి వెళ్ళి కవితతో పాటు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శించారు. అలాగే బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఎస్ బిఐటి విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ(ఆర్జేసి) ఇంటికి వెళ్లి ఆమె పరామర్శించారు.

### ఘన స్వాగతం...

ఖమ్మంలో వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు.

## సీసీఐ పత్తికొనుగోలులో జరిగిన అవినీతిపై నిజాలు నిగ్గుతేల్చాలి

**- బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలి**

**- రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందునాయక్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాలోని వ్యవసాయ జనగామ గ్రేన్ మార్కెట్, కొడకండ్ల మార్కెట్, స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ల పరిధిలో సిసిఐ పత్తి కొనుగోలులో జరిగిన అవినీతిపై విజిలెన్స్ అధికారులు నిజ నిజాలు నిగ్గ తీర్చాలని, అలాగే బాధ్యులైన జిల్లా అధికారుల నుండి కిందిస్థాయి అధికారుల వరకు పాత్ర ఉన్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్ డిమాండ్‌చేశారు. జనగామ జిల్లాలోని జనగామ వ్యవసాయ గ్రేన్ మార్కెట్ అదేవిధంగా కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ల పరిధిలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలలో దొంగ టిఆర్‌లతో కోట్ల రూపాయలు కొల్లగొట్టి సొమ్ము చేసుకున్న వ్యవసాయ మార్కెటింగ్ శాఖ జిల్లాస్థాయి అధికారుల నుండి కిందిస్థాయి అధికారుల వరకు పాత్ర ఉన్న ప్రతీఒక్కరిపై నిజ నిజాలు నిగ్గ తేల్చి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం నాడు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో భూక్యా చందునాయక్ విలేకరులతో మాట్లాడుతూ జనగామ జిల్లా పరిధిలోని పైన తెలుపబడిన మూడు వ్యవసాయ మార్కెట్లో పరిధిలో 15పత్తి మిల్లులు ఉన్నాయని, ఈ 15మిల్లులలో ప్రభుత్వం రైతు సంఘం పోరాట ఫలితంగా సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని, కానీ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ జిల్లాస్థాయి అధికారుల నుండి క్రిందిస్థాయి అధికారుల వరకు ఆన్లైన్ తక్ పట్టీలు సంబంధం లేని వ్యక్తులపై టీఆర్ సృష్టిస్తూ, ఐడి నెంబర్లు సృష్టించి ప్రతి కింటాకు 22రూపాయల చొప్పున సుమారు కోటి 20లక్షల రూపాయలు ఈమూడు మార్కెట్లో పరిధిలో అక్రమ పద్ధతిలో చేతులు మారినట్టు ఈనెల 19 జనగామ వ్యవసాయ మార్కెట్‌లో విజిలెన్స్ శాఖ వారు విచారణ చేసి కేవలం 100తక్ పట్టీలు తీసుకువెళ్లినట్టు వివిధ పత్రికలలో వచ్చిన పరిస్థితి ఉందని, కానీ ఈ మార్కెట్ల పరిధిలో అనేక చిల్లర కాంటాలు ఉన్నాయని, దొడ్డిదారిన టిఆర్, ఐడి నెంబర్లు సృష్టించి సిసిఐకి అమ్మి సొమ్ము చేసుకున్న పరిస్థితి ఉన్నదని కాబట్టి కాటన్ మిల్లులో యజమానులు చిల్లరకాంట నిర్వాహకుల వద్ద సిసిఐ అధికారుల వద్ద సుమారు రెండు కోట్ల రూపాయలు తప్పుడు పద్ధతులలో దొడ్డిదారిన అక్రమంగా కోట్ల రూపాయలు సొమ్ము చేసుకున్నారని, అదేవిధంగా జనగామ వ్యవసాయ మార్కెట్‌కు ప్రతి వార్షిక సంవత్సరం సుమారు 10కోట్ల వరకు ఆదాయం వస్తున్నదని అట్టి ఆదాయాన్ని మార్కెట్ అభివృద్ధికి అదేవిధంగా మార్కెట్ పరిధిలోని లింగాల ఘనపూర్, రఘునాథపల్లి మండలాలలో ఐదు ఎకరాల చొప్పున భూమి సేకరించి రైతులు ధాన్యం ఆరబెట్టుకోవడానికి కల్లాలను ఏర్పాటు చేయాలని మార్కెట్‌కు ధాన్యం విక్రయించడానికి తెస్తున్నటువంటి రైతులకు ఉచిత భోజన వసతి కల్పించాలని, అదేవిధంగా రైతులకు మార్కెట్లో పనిచేస్తున్న కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని జనగామ వ్యవసాయ మార్కెట్ లో 2016నుండి నేటి వరకు సుమారు 8సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇనాం పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రైతులు మార్కెట్ కు తెస్తున్న అన్ని ఉత్పత్తులను ఇనాములో కొనుగోలు చేయకుండా రైతులను మోసగిస్తూ భారీ ఎత్తున అక్రమ సంపాదన చేసుకుంటున్నారనిఅన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో వర్గ వీబేదాలు మరోసారి భగ్గుమన్నాయి

**-సామాజిక వర్గల్లో చేరో వైపు వర్గ విబేధాలు**

**-రజతోత్సవ సన్నహక సమావేశంలో బయటపడ్డ విభేదాలు**

**-ఒంటెద్దు పొకడలతో వ్యవహరిస్తున్న మాజీ మంత్రి**

**-ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు**

*మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సన్నహక సమావేశంలో బిఆర్ఎస్ పార్టీలో వర్గ విభేధాలు బయటపడ్డాయి. రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 24సంవత్సరాలు పూర్తిచేసుకొని 25వ వసంతలంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా వరంగల్‌జిల్లా ఎల్కతుర్తిలో ఏర్పాటు చేసిన భారీ రజతోత్సవ సభ సన్నహక సభల సాక్షిగా మహబూబాబాద్‌లో మరోసారి వర్గవిభేదాలు బయటపడ్డాయి. ఈ మేరకు ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు జిల్లా పార్టీ సమావేశంలో ఆయన



మాట్లాడుతూ బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మహబూబాబాద్ నియోజకవర్గానికి సత్యవతి రాథోడ్‌ను ఇంచార్జ్ ఇవ్వడంతో పాటు సభను విజయవంతం చేసేలా బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. ఏర్పాట్లలో మునిగి తెలిన మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ సన్నహక సమావేశాల్లో భాగంగా ఇటీవల మహబూబాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో తనకు ఏమాత్రం సమాచారం ఇవ్వకుండా సన్నహక సమావేశాన్ని నిర్వహించారని ఇది ఎంతమాత్రం సరైంది కాదన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అందరు కలసి కట్టుగా సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని సూచించగా మహబూబా బాద్‌లో మాత్రం ఎవరికి వారు యమునా తీరే అన్న చందంగా మారడంతో పాటు ఒంటెద్దు పొకడలు ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నహక సమావేశంలో తనకు కనీసం సమాచారాన్ని కూడా ఇవ్వలేదని మాజీమంత్రి సత్యవతిపై అసహనం వ్యక్తం చేశారు. ఇలాగే వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో పార్టీకి తీరని నష్టం వాటిల్లే ప్రమాధం ఉందని ఎమ్మెల్సీ రవీందర్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఇలాంటి చర్యలను మానుకొని అందరిని సమన్వయంతో కలుపకపోయి బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం అయ్యేలా కృషిచేయాలని కోరారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వెంకటరెడ్డి, వేణు, రఘు, శ్రీను, కిరణ్ తదితరులు ఉన్నారు.



## నిరుపేదలకు భోజనం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత**

**ఖమ్మం ఏప్రిల్ 20, ప్రభాత వార్త:**

ఖమ్మంలోని కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ఆదివారం భిక్షాటన చేసే యాచకులకు, వృద్ధులకు వికలాంగులకు బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్లు, భోజనం, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు మాట్లాడుతూ...ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని యాచకులు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు. చాలామంది ఎండ దెబ్బకు సొమ్మసిల్లి పడిపోతున్నారని, వారి ఆరోగ్య జాగ్రత్తల దృశ్య తన వంతుగా సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బాలు తెలిపారు. మానవ సేవయే మాధవ సేవగా భావించి తమకు తోచిన రీతిలో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ తమ వంతుగా చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. ఎండాకాలంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, రోజురోజుకు ఎండల తీవ్రత పెరిగిపోతున్న నేపథ్యంలో భిక్షాటన చేసే యాచుకులకు, రోడ్ల వెంట ఉండే నిరుపేదలకు తమకు తోచిన రీతిలో ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు సిహెచ్. ప్రవళిక, పంది వేణు, కె. సైదులు, పడిశాల వీరస్వామి, సీతారాములు, కాశయ్య, చక్కయ్య పాల్గొన్నారు.

## ఐఎంఏ జనగామ శాఖ ఆదర్శంగా ఎదగాలి

**-ప్రభుత్వ విప్ డా.రామచంద్రునాయక్**

**- ఐఎంఏ జనగామ అధ్యక్షునిగా డా.జె.బాలాజీ**

*జనగామ టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*

వైద్యవృత్తిలోకి కొత్తగా వచ్చే వారికి చక్కని మార్గదర్శనం చేసి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంస్థలో జనగామశాఖ ఆదర్శ వంతమైన శాఖగా గుర్తింపు పొందాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ డా. జె. రామచంద్రు నాయక్ సూచించారు. శనివారం రాత్రి జనగామలోని ఒక వేడుకల మందిరంలో జరిగిన ఐఎంఏ జనగామ శాఖ నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకారోత్సవంలో డా. రామచంద్రునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఐఎంఏ జనగామశాఖ అధ్యక్షుడు డా. జె. బాలాజీ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో విప్ మాట్లాడుతూ ఏ సంస్థలోనైనా పరస్పర సహకారభావం కలిగి ఉంటే ప్రగతి సాధన సుసాధ్యం అన్నారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డా. ద్వారాకానాథరెడ్డి నూతన కార్యవర్గ సభ్యుల చేత పదవీ ప్రమాణ స్వీకార ప్రతిజ్ఞ చేయించారు. డా. జె. బాలాజీ మాట్లాడుతు 1993లో చార్టర్ అధ్యక్షునిగా, డా. ఎస్. రాంనర్సయ్య, చార్టర్ కార్యదర్శిగా డా. డి. లవకుమార్ రెడ్డి నేతృత్వంలో ప్రారంభం చేసిన జనగామ శాఖ సాధించిన మైలు రాళ్లలో ప్రధానంగా రాష్ట్ర సభ జనగామలో నిర్వహించి జాతీయ స్థాయిలో ఉత్తమ బ్రాంచి అవార్డు సాధించిన ప్రగతికి తగ్గట్టుగా తమ కార్యవర్గం పనిచేసి సంస్థ ప్రతిష్టను కాపాడుతామన్నారు. సమావేశంలో విశిష్టఅతిథిగా పాల్గొన్న జనగామ శాసన సభ్యుడు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన, పనిపరంగా సంతృప్తి ని ఇచ్చే వైద్య రంగంలో చేరిన డాక్టర్లను అభినందించారు. నూతన కార్యావర్గాన్ని అభినందిస్తూ రాష్ట్ర కోశాధికారి డా. దయాల్ సింగ్, జిల్లా వైద్యాధికారి డా. మల్లికార్జున్ రావు, తక్షణ పూర్వ అధ్యక్షుడు డా. ఏ. శ్రీనివాస్, తక్షణ పూర్వ మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున లింగయ్య, సీనియర్ లీడర్స్ డా. సిహెచ్ రాజమోళి, ఎల్. లక్ష్మీనారాయణనాయక్, డా. పి. సుగుణకర్ రాజు, డా. రవీందర్ గౌడ్, డా. జి. గోపాల్ రెడ్డి, డా. కల్నల్ బిక్షపతి, డా. ఎం. ఇన్నారెడ్డి, డా. స్వప్న లింగమూర్తి, డా. విజయలక్ష్మీ, డా. ప్రీతీ దయాల్, డా. ఎల్. అశోక్, లయన్స్ ఇంటరనేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం వ్యాఖ్యాతలుగా డా. స్వప్న రాథోడ్, డా. రంజిత్ కుమార్, డా. విజ్ఞశ్రీ వ్యవహరించగా, కార్యదర్శి డా. ఏ. శ్రీకాంత్ వందన సమర్పణ చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్ష, కార్యదర్శులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ముఖ్యఅతిథి, అభిమానులు ఘనంగా సన్మానం చేశారు.

# గంగారం లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పై ప్రచారం

*గంగారం ఏప్రిల్ 20 ప్రభాతవా*

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్ , జై సంవిధాన్ పై ప్రచార కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు, ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ సూచనల మేరకు, మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు నేతృ త్వంలో జై బాపు జై భీమ్ జై సంవిధన్ ప్రచార కార్యక్రమాన్ని ఆదివారం తిరుమలగండి, పుట్టాలబుపతి, మడగూడెం, గంగారం, పందెం, కోడిసలమిట్టా, లో చేపట్టారు ఈ కార్యక్రమంలో గంగారం మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సుంకరబోయిన మోగిలి పాల్గొని పలు గ్రామలలో బైక్ యాత్ర చేపట్టి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని వివరించారు భారత రాజ్యాంగం లక్షణాలు ప్రపంచంలో లి ఖించబడిన ప్రతి రాజ్యాంగానికి సాధారణ మరియు విశిష్ట లక్షణాలు ఉంటాయి. రాజ్యాంగ రచన సమయానికి ఆ దేశంలో నెలకొని ఉన్న రాజకీయ సాంస్కృతిక చారిత్రక పరిస్థితులు ఈ లక్షణాలలో చోటు చేసుకుంటాయి అలాంటి లక్షణాలు భారత రాజ్యాంగంలో కూడా చాలా ఉన్నాయి. అతిపెద్ద భారత రాజ్యాంగం, దృడ అదృఢ రాజ్యాంగం, సమాఖ్య ఏక కేంద్ర రాజ్యం, పౌరసత్వం , ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు , ప్రాథమిక విధులు, పార్లమెంటరీ తరహా ప్రభుత్వం, ఏక కేంద్ర లక్షణాలు కలిగిన సమాఖ్య వ్యవస్థ. గల గొప్ప లక్షణాలు కలిగిన రాజ్యాంగం దీనిని కాపాడుకునే బాధ్యత దేశంలోని ప్రతి ఒక్క పౌరునికి బాధ్యత ఉంది అని రాజ్యాంగం ఉన్నంతవరకే దేశంలోని ప్రజలు పరిపాలన సురక్షి తంగా ఉంటుంది అని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఈసం రామ, మాజీ ఎంపిపి సువర్ణపక సరోజన జగ్గారావు, మాజీ వైస్ ఎంపిపి, మూడీగా వీరభద్ర పోతయ్య, మండల నాయకులు, రాదరపు కొమురయ్య, గిరాగని శంబయ్య, రామారావు, సాంబయ్య, నర్సాక్క, తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ చేసుతున్న అభివృద్ధిని ఓర్వలేకనే దృష్ప్రచారం చేస్తుంది

**బిఆర్ఎస్ కళ్ళుండి చూడలేని కబుదుల్లాగా ప్రవర్తిస్తుంది**

**బిఆర్ఎస్ పార్టీ ప్రోటోకాల్ లేకుండా ఎక్కడ కూడా మంత్రి సీతక్క కుమారుడు పాల్గొనలేదు ఇది వాస్తవం : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య**

*కొత్తగూడ ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలల్లో అనేక సంక్షేమ పథకాలు పెట్టి ప్రజా ధారణ పొందుతుంటే కల్లుండి కబోదిల ప్రవర్తిస్తున్న టీఆర్ఎస్, బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా ఇంచార్జ్ బడే నాగజ్యోతి, మండల నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి సీతక్క కొత్తగూడ, గంగారం మండలాల స్థితిగతులపై అణువణువు ఆమెకు తెలుసు అందుకే ఈ మండలాల అభివృద్ధికి 98 కోట్లు మంజూరు చేసి 18 కోట్ల సిసి రోడ్లు నిర్మాణం చేసిందన్నారు. రేవంత్ సర్కార్ రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తిగా చేసిందన్నారు. యువత అభివృద్ధి కొరకు సంక్షేమ పథకాలతో పెద్దపీట వేసిందన్నారు. ప్రోటోకాల్ లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలలో ఎక్కడ కూడా మంత్రి సీతక్క కుమారుడు సూర్య పాల్గొనలేదని, ఉంటే ఆధారంతో నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు. అసత్య ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తే ప్రజలు ఊరుకోరని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం బిఆర్ఎస్ పార్టీకి చెపుతారని ఆయన అన్నారు. రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ బానోత్ రూప్ సింగ్, మాజీ ఎంపీపీ బానోత్ విజయ, జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపాయ, నాయకులు గుమ్మడి సమ్మయ్య, పాలవత్ సురేష్, వల్లపు రంజిత్, నోముల ప్రశాంత్, యాదగిరి కిరణ్, సిరిగిరి సురేష్, మోలాన తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

*పరకాల ఏప్రిల్ 20 (ప్రభాత వార్త)*

అగ్ని ప్రమాదాలు సంభవించ కుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పరకాల అగ్నిమాపక శాఖ అధికారి భద్రయ్య అన్నారు. ఈ నెల 14న ప్రారంభమైన అగ్ని మాపక వారోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా పరకాల అగ్నిమాపక కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముగింపు సమావేశానికి పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల అజాగ్రత్తగా వ్యవ హరిస్తున్నారని దీని వల్లనే తరచుగా ప్రమాదాలు సంభవిస్తున్నా యని పేర్కొన్నారు. అగ్ని ప్రమాద నివారణ చర్యలు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఏ మాత్రం ప్రమాదాలు జరగవని ఆస్తి కూడా ఏ మాత్రం నష్టం జరగదని ఆయన అన్నారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే 101కు ఫోన్ చేసి తమకు సమాచారం ఇవ్వాలని అగ్నిప్రమాదాల నుంచి విముక్తి కలిగేందుకు ఆస్తులను రక్షి ంచుకునేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు సంభవించే సమయంలో తీసుకో వాల్సి న జాగ్రత్తలను ఆయన వివరించారు. ఈ సమావేశంలో మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ , కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హాకీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ హాకీ క్లబ్ నూతన అధ్యక్షుడు తోట రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి బొడిగె తిరుపతి లను ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హాకీ క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. వీరితో పాటు హాకీ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ సెక్రటరీ ఉమా మహేశ్వర్, లారీ అసోసియేషన్ గౌరవ సలహాదారునిగా ఎన్నికైన ఎండి. సజ్జు లను క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ లో గత 60 సంవత్సరాలుగా హాకీ కి హుజురాబాద్ పెట్టింది పేరు అని అన్నారు. ఎంతో మంది క్రీడాకారులు రాజకీయంగా, ఉద్యోగంలో ఈ హాకీ నుండి స్థిరపడిన వారు ఉన్నారని అన్నారు. రాబోయే తరాలకు కూడా హాకీని పరిచయం చేసి వారిని అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, వేముల రవి కుమార్, ఆరెల్లి రమేష్, ఎండి. యూసుఫ్, సహాయ కార్యదర్శి సాదుల శ్యాం, సిహెచ్ రాజు, రాజేష్, కే. రాజేష్, ఎస్. విక్రమ్, ఏం. విక్రమ్, సాంబరాజు, పరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ఆలపాడు లో రెండు ఎకరాలలోని మొక్కజొన్న పైరుకు నిప్పు...

**- కాలి బూడిదైన కంకులు**

*బోనకల్, ప్రభాతవార్త :*



ఆరుగాలం కష్టపడి పని చేసిన పండించిన మొక్కజొన్న పైరు అగ్నికి ఆహుతి ఐ రైతుకు కన్నీరు మిగిల్చిన సంఘటన మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో చోటుచేసుకుంది బాధితుడు మలాది అచ్చయ్య తెలిపిన వివరాల ప్రకారం నారాయణపురం మైనర్ కాలువ పరిధిలో రెండు ఎకరాలను కౌలుకు తీసుకొని అచ్చయ్య మొక్కజొన్న సాగు చేశాడు ఈ సంవత్సరం మొక్కజొన్నకు సాగునీరు అనుకూలంగా రావడంతో పాటు పైరు కూడా మంచి దిగుబడులు వచ్చాయి దీంతో ఆర్థికంగా నష్టాల బారి నుండి ఒడెక్కుతానని భావించిన అచ్చయ్యకు తీవ్ర నష్టం జరిగింది తాను కౌలుకు తీసుకొని మొక్కజొన్న వేసిన బలమైన కంకి వేసి ఎకరానికి 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని ఆశించాడు ఇటీవల వీచిన బలమైన గాలులతో పాటు వర్షానికి పైరంతా కింద పడిపోయింది దీంతో కంకి కూలీల ద్వారా వినిపించాలని అచ్చయ్య భావించాడు ప్రస్తుతం కూలీల కొరత తీవ్రంగా ఉండటంతో కొంత ఆలస్యమైంది అక్కనున్న పొలాలన్నీ మిషన్ ద్వారా కంకి పట్టించారు గుర్తు తెలియని వ్యక్తులు మొక్కజొన్నకు నిప్పు పెట్టడంతో కాలువ పక్కగా ఉన్న చెత్త కాలుకుంటూ వచ్చి అచ్చయ్య చేనుకు మంటలు అంటుకొని పూర్తిగా కాలిపోయింది రెండు ఎకరాల్లోని సుమారు 80 క్వింటాళ్ల మొక్కజొన్నలు కాళీ బూడిద అయ్యాయి దీంతో అచ్చయ్యకు సుమారు లక్ష 60 వేల రూపాలు నష్టం జరిగింది ప్రభుత్వం తనను ఆదుకోవాలని అచ్చయ్య వాపోయాడు.

**- అనాలోచితంగా పంట వ్యర్థాలకు నిప్పు పెట్టవద్దు**

రైతులు పంట వ్యర్థాలకు అనాలోచితంగా నిప్పు పెట్టవద్దని తాసిల్దార్ పున్నం చందర్ సూచించారు ప్రధానంగా అనేకమంది మొక్కజొన్న పైరును కైలు చేయలేదని అటువంటి వారి పంట కాలి బూడిద అయ్యే పరిస్థితి ఉందని హెచ్చరించారు. అంతేకాకుండా మామిడి తోటలు శుభాబుల్ తోటలు పామాయిల్ తోట లు సాగు చేస్తున్నారని వాటికి నిప్పంటుకొని తీవ్రంగా నష్టం జరిగే పరిస్థితి ఉందని తెలిపారు పంట వ్యర్థాలను కాల్చేముందు దగ్గరుండి ఇతర పొలాలకు మంటలు యాపించకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు ఇతర రైతులకు రాష్ట్రం జరిగే విధంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ అలిశెట్టి పున్నం సుందర్ హెచ్చరించారు. కాలుకున్న పంటను కాపాడేందుకు మధిర అగ్నిమాపక వారికి ఇవ్వగా వారు వచ్చేసరికి పంట పూర్తిగా కాలిపోయింది.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**- ముగ్గురికి తీవ్రంగా గాయాలు**

*నేలకొండపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*



మృతి చెందిన హరికిరన్ (36)

నేలకొండపల్లి గ్రామం వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్రంగా గాయాలు అయ్యాయి. నేలకొండపల్లి నుంచి కోదాడ వైపుకు వెళ్తున్న లారీ డ్రైవర్ మద్యం మత్తులో అతి వేగంగా వెళ్ళుతూ రహదారి పైన వెళుతున్న మూడు బైక్ లను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. మరొకరు మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ముగురిని నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి వైద్యులు ప్రాథమిక చికిత్సలు చేసిన తర్వాత మెరుగైన వైద్యం కోసం వారిని అంబులెన్స్ వాహనం లో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. సంఘటనా స్థలంకు నేలకొండపల్లి పోలీసులు చేరుకుని విచారణ జరుపుతున్నారు.



## కమలా రాజశేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆల్‌పెన్షనర్స్

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం లయన్స్ క్లబ్ తొలి మహిళ అధ్యక్షురాలుగా పిన్నింటి కమల రాజశేఖర్‌ను ఆదివారం ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ... భద్రాచలం పట్టణంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం, శివానంద ఆశ్రమంలో, శ్రీ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో విరివిగా పాల్గొంటున్న కమల రాజాశేఖర్‌కు తొలి మహిళా అధ్యక్షురాలుగా ఎన్నిక కావడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎల్.వీ.ప్రసాద్, కోశాధికారి డి.కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి, సంఘం సలహాదారు మాదిరెడ్డి రామ్మోహనరావు, ఉపాధ్యక్షులు ఎస్.రాజబాబు, నాయకులు విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, దీకొండ వెంకటేశ్వర్లు, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మంలో జరిగిన పాటల పోటీల్లో సత్తా చాటిన భద్రాద్రి గాయకుడు శ్రీనివాస్

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఎన్ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగిన సినీ ట్రాక్ సింగింగ్ పోటీలు శనివారం రాత్రి జరిగాయి. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి మొత్తం 75 మంది గాయనీ, గాయకులు పోటీలో పాల్గొనగా ... ఇందులో భద్రాచలంకు చెందిన పోకల శ్రీనివాస్ ప్రథమ స్థానం సంపాదించుకున్నారు. 2వ స్థానంలో వరంగల్‌కు చెందిన పీ.స్వప్న, 3వ స్థానాన్ని చింతకానికి చెందిన కృపానందం, 4వ స్థానాన్ని విజయవాడకు చెందిన ఎం.మాధవి, 5వ స్థానాన్ని చిలకలూరిపేటకు చెందిన రాజకుమార్‌లు కైవసం చేసుకున్నారు. దివంగత గాయకుడు ఎస్పీ బాలు ఈ టీవీ పాడుతా తీయగాలో పలు ఎపిసోడ్‌లలో న్యాయనిర్ణేతగా వ్యవహరించిన రాజా బాబు, సంగీత ఉపాధ్యాయురాలు సరళలు ఈ పోటీలకు న్యాయనిర్ధేతలుగా వ్యవహరించారు. కాగా ప్రథమ స్థానంలో గెలుపొందిన పోకల శ్రీనివాస్‌కు భద్రాచలం వాసులు అభినందనలు వర్షం కురిపించారు.

## ప్రభుత్వం స్థానిక సమస్యలు పరిష్కరించాలి

### -సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొల్లి సత్యనారాయణ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను సంపూర్ణంగా వెంటనే అమలు చేయాలని, గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం దుమ్ముగూడెం మండలం తురుబాక గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించగా గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ వాటర్ రావడం లేదని, వీధిలైట్లు కూడా సరిగ్గా పనిచేయడం లేదని, ప్రజలు సిపిఎం బృందానికి తెలిపారు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలో మహాలక్ష్మి పథకాన్ని మహిళలకు రూ.2500 ఇవ్వాలని కోరారు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రకటించిన జాబితాతో పాటు, అర్హులైన అందరికీ కూడా ఇవ్వాలని, 4000 రూపాయల పెన్షన్ వెంటనే అమలు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో షోషల్ మీడియా మండల కన్వీనర్ కుమ్మరికుంట సాంబశివరావు, చెలికని. వెంకన్న, గుమ్మడి సూర్యం, కృష్ణ,గుంజలా. శ్రీనివాస్,బొల్లి ఖాదర్ బాబు, గుమ్మడి చిన్నక్క,బేతం రత్నం,నిర్మల, మోతుకూరి వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ పర్వదినం ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న క్రైస్తవులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ఆదివారం ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలోని పలు చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్‌లు ఈస్టర్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. మానవాళి సంక్షేమం కోసం, రక్షణ కోసం క్రీస్తు సిలువపై మరణించి తిరిగి మూడు రోజుల అనంతరం లేచిన సందర్భంగా ప్రపంచంలోని క్రైస్తవులందరూ ఈస్టర్ పర్వదిన వేడుకల్లో పాల్గొంటారని వెల్లడించారు. మండలంలోని డబ్ల్యూఎల్ రేగుబల్లి గ్రామంలో గల సీఎస్ఐ కల్వరి దేవాలయంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధి ప్రవీణ్ ప్రార్ధనల్లో పాల్గొనగా పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు ప్రార్ధనల్లో పాల్గొని క్రైస్తవులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ డీకన్ వినయ్‌కుమార్, రెవరెండ్ కే.మోహన్‌రావు, ప్రవీణ్‌కు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

## ఘనంగా ఏపీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం దుమ్ముగూడెం మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. టీడీపీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కెల్లా వేణు, నల్లారి వీర్రాజు, జీరి సత్యనారాయణ, తాళ్ళూరి వీర్రాజు, శ్రీనివాస్, గుడ్ల తాతారావు పాల్గొన్నారు.



## పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్న పాయం

**బూర్గంపహాడ్ ,ఏప్రిల్ 21, ప్రభాత వార్త:**



బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి సాంబ కూతురు ఇటీవల వివాహమైన సందర్భముగా నూతన దంపతులను ఆదివారం నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందించారు. అనంతరం సారపాక సుందరయ్య నగర్ లో నూతన గది ప్రార్ధన మందిరం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈస్టర్ పండుగ సందర్భంగా చర్చిలో స్థానిక క్రైస్తవులతో కలిసి ప్రార్ధనలు చేసి కేక్ కట్ చేసి ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేసారు. పాస్టర్లు క్రైస్తవ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి బట్ట విజయ గాంధీ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహిముద్ ఖాన్, పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు ఇంగువ రమేష్, భజన ప్రసాద్, కిషోర్, చిప్ప రాజు,పినపాక నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రెటరీ రహీం, మాజీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, బూర్గం పహాడ్ టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు,చల్లా వెంకటనారాయణ, మోహన్ రెడ్డి, కాటం వెంకట్ రెడ్డి, శంకర్ గార్లపాటి, ఈశ్వర్, రవి, మహిళ నాయకులు, మండల యువజన నాయకులు, క్రిస్టియన్ సోదరులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఏపీ సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా అన్నదానం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం కూనవరం రోడ్డులోని సరోజిని వృద్ధ ఆశ్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజును పురస్కరించుకుని టీడీపీ నాయకులు ఆదివారం ఘనంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. సరోజినీ వృద్ధ ఆశ్రమం నందు ముందుగా కేక్ కట్ చేసి అక్కడ ఉన్న వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ... భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చెందిందంటే ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కరకట్ట నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, తాలిపేరు బ్రిడ్జి నిర్మాణం, శబరి బ్రిడ్జి నిర్మాణం, భద్రాచలం నుండి లొట్టిపిట్ట గండి వరకు రహదారులు నిర్మాణం బ్రిడ్జిలు నిర్మాణం రామాలయం అభివృద్ధి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు రూప శిల్పి నారా చంద్రబాబునాయుడు అని నాయకులు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కుంచాల రాజారామ్, కంభంపాటి సురేష్, పట్టణ నాయకులు నూతలపాటి దాసయ్య, కొడాలి చంటి, పోటు వెంకటేశ్వర్లు, రేపాక రాంబాబు, తదితరులు నాయకత్వంలో ఈ కార్యక్రమం జరగగా.. కొండవీటి సుబ్రమణ్యం, పల్లంటి దేశప్ప, కొర్లపాటి రాము, గున్నం రమేష్, తూము శ్రీను, మద్దుకూరు రమేష్, తోటకూర శ్రీహరి, ఫ్రూట్స్ శ్రీను, కొండవీటి నాగేశ్వరావు, కొండవీటి రమేష్, నగేష్, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### -సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

**సారపాక, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కుంజ కృష్ణ, మణుగూరు డివిజన్ నాయకులు వైయస్ రెడ్డి, పివైఎల్ జిల్లా నాయకులు బర్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. సారపాక లో ఆదివారం జరిగిన ముఖ్యల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గెలిచినక ప్రజా సమస్యలను విస్మరించిందని గోదావరి వరద ముంపు బాధితుల సమస్యలను పరిష్కరించలేదని వారికి ఇస్తామన్న ఇండ్లు ఇంటి స్థలాలు ఇంతవరకు ఇవ్వలేదని తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు వానొస్తే వలవల గాలొస్తే గలగల అన్న మాదిరి గోదావరి ముంపు బాధితుల సమస్య ఉందని వారన్నారు ఈ జూన్లో వరదలు వస్తే మళ్లీ సారపాక ముందు ప్రాంతాలు మునిగిపోతాయని ముందస్తు చర్యలు తీసుకోవాలని గత ప్రభుత్వాలు ఈ ప్రభుత్వం ఇచ్చిన వర్మపు బాధితులకు నరక ప్రాంతంలో ఇండ్ల స్థలాలు నిర్మించి ఇవ్వాలని అలాగే బిపిఎల్ లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వృద్దుల వితంతుల పెన్షన్లు పకడ్బందీగా ఒకటో తారీకు ఇవ్వాలని వారు అన్నారు. బిపిఎల్ ప్రాంతంలో చదువుకొని ఐటిఐ ఇంజనీరింగ్లు చేసిన విద్యార్థులు నిరుద్యోగులుగా ఉన్నారని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు అన్నారు బిపిఎల్ ఏమనిబంధనలు బహిర్గత పరచాలని వారన్నారు ఈ సమస్యలు పరిష్కరించకపోతే దశల వారి ఆందోళన చేస్తామని వారి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు వరద బాధితులు ముంపు ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వజ్రోత్సవ బహిరంగ సభకు అందరి తరలి రావాలి...

**- డప్పు వాయిద్యాల నడుమ ప్రత్యేక ప్రచారం చేసిన కాపు దంపతులు**

**- బొట్టు పెట్టి మరీ ఆహ్వానించిన కాపు సీతాలక్ష్మీ**

కొత్తగూడెం, ఏప్రిల్ 20 – ప్రభాతవార్త:





ఇంటింటికి తిరిగి బొట్టు పెట్టి ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ సభకు రమ్మని మున్సి పల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ-కృష్ణ దంపతులువినూత్న రీతిలో ప్రచారం చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జి, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు రామవరంలో బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) పార్టీ 27న వరంగల్ లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు నిర్వహించనున్న రజతోత్స వ మహా సభకు ప్రజలు వేలాదిగా హాజరయ్యేలా కాపు సీతాలక్ష్మీ దంపతులు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. రామవారంలో ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి సభకు ఆహ్వానం పలుకుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ పట్ల గల నిబద్ధతతో, బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రతి కుటుంబాన్నీ కలిసి సభలో పాల్గొనాలని కోరుతున్నారు. ప్రజలతో బిఆర్ ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలిజేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక ఉచిత హామీలు ఇచ్చి ప్రజలను మోసాగించారని అన్నారు, ప్రత్యక్ష ప్రచారం చేయడం స్థానికంగా మంచి ఆదరణ పొందుతోంది. ఈ దంపతుల సేవా దృక్పథం, పార్టీ పట్ల ఉన్న అంకితభావం నమ్మకం ఇతరులకు ప్రేరణగా మారుతుందని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ, ఖాజా బక్ష్, షరీఫ్ మధు బాబు జాన్, ఈశ్వరి, సుమ, రమ్య కృష్ణ, తమ్మీశెట్టి నాగమని, పల్లవి, సుల్తానా, కతిజ, ఆషాపాసి, స్వాతి, నందిని, రాణి, వరలక్ష్మి, వాసుకి, మాలతీ, దేవి, శైలజ, అప్పు, నవత, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

# విఠల్‌రావు తనయుడు రాకేష్ మృతికి సీపీఐ శ్రేణులు

కొత్తగూడెం, ఏప్రిల్ 20 – ప్రభాతవార్త:

సిపిఐ ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు, తొలితరం కమ్యూనిస్టు, దివంగత నేత టి బి విఠల్ రావు తనయుడు, కొత్తగూడెం పట్టణం రైటర్ బస్తీకి చెందిన టిబి రాకేష్ (60) అనారోగ్యంతో శనివారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. తన ఇద్దరు చెల్లెలు ప్రతిమ, అరుణతో మృతుడు రాకేష్ రైటర్ బస్తీలో నివాసముంటున్నాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాకేష్ శనివారం అర్ధరాత్రి మృతి చెందారు. రాకేష్ మృతదేహం వద్ద నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యుల సూచన మేరకు హైదరాబాద్లోని చిలకలగూడలో ఉంటున్న విఠల్ రావు రెండో కుమారుడు గణేష్ గృహానికి రాకేష్ మృత దేహాన్ని అంత్యక్రియలు జరిపేందుకు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వర్కర్స్ యూనియన్ నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, జి వీరాస్వామి తదితరులు రాకేష్ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి యూసుఫ్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కె స్వామి, వి మహేందర్, అయ్యాలం, ఆర్ శేఖర్ , ఇన్సాఫ్ భద్రాద్రి జిల్లా నాయకులు ఎస్ కె ముక్తియార్ తదితరులు మృతదేహంపై పార్టీ జెండాని, పూలమాలను ఉంచి ఘన నివాళులర్పించారు, అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పార్లమెంటు సభ్యునిగా, ఏఐటీయూసీ నేతగా ప్రజలకు, కార్మికవర్గానికి విఠల్ రావు యెనలేని సేవలు అందించారని, పార్లమెంటు సభ్యునిగా బొగ్గుగని కార్మికులకు బోనస్ (పిఎల్ఆర్) చట్టాన్ని విఠల్ రావు సాధించిపెట్టారని తెలిపారు. యూనియన్కు, పార్టీకి సేవలందించిన విఠల్ రావు కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని, వారికి ఏ కష్టమొచ్చినా ఆదుకుంటామని స్పష్టం చేశారు.



# ఎన్టీఆర్ బొమ్మ వద్ద నుండి సింగరేణి ఆసుపత్రి వద్ద వరకు రోడ్డు వెడల్పు పనులు వెంటనే పూర్తి చేయాలి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ డిమాండ్**

**- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 20 – ప్రభాతవార్త:



గత మూడు సంవత్సరాల నుండి రోడ్డు వెడల్పు పేరుతో సింగరేణి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఎన్టీఆర్ బొమ్మ వద్దకు వరకు రోడ్డు వెడల్పు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది అట్టి రోడ్డు పనులను గత మూడు సంవత్సరాల నుండి నత్త నడక నడుస్తూ రోడ్డుకి ఇరువైపులా తవ్వేసి ఎవరికీ పట్టనట్లుగా సంబంధిత అధికారులు వివరిస్తున్నారనీ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల రోడ్డు పనులు ఎక్కడికి అక్కడే ఆగిపోయాయని దానివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రోడ్డు వెడల్పు చేసి రోడ్డును అభివృద్ధి పరచాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక హనుమాన్ బస్తి సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ... గత మూడు సంవత్సరాల నుండి రోడ్డు వెడల్పు పేరుతో ఇండ్ల ముందు దుకాణాల ముందు ఎక్కడబడితే అక్కడ తవ్వేసి పనులు మరమ్మత్తులు చేయకుండా ఆపు చేయడం వల్ల బస్తీలకు వెళ్లే అవకాశం లేదని గుంతలు గుంతలు గా ఉండడం వల్ల ఆటోలు వాహనాలు తిరగలేని స్థితి ఉందని ఆక్సిడెంట్లు కూడా అవుతున్నాయని ప్రమాదాలు జరిగిన తర్వాత రోడ్డు వెడల్పు పనుల వల్లనే ఇటువంటి దారుణాలు జరుగుతున్నాయని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో వెంటనే రోడ్డు వెడల్పు చేసి పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. పనులు వెంటకే ప్రారంభించక పోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు . త్వరలోనే సంబంధిత ప్రజలను తీసుకొని కలెక్టర్ వద్దకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎన్ఎస్ రాజు శాఖ కార్యదర్శి గుగులోత్చక్రం నాయకులు గిరి అల్తాఫ్ బాబురావు , గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరగనున్న ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, ఏప్రిల్ 20 – ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించుటలో జిల్లా యంత్రాంగం మరియు అధికారులు నిమగ్నమై ఉన్నందున సోమవారం ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐ డి ఓ సి కార్యాలయానికి రావద్దని సూచించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# జీనియస్ బుక్ ఆఫ్ రికార్డులో విశ్వామిత్ర చౌహాన్

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 20 – ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణ కొరకు వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతూ ప్రముఖులతో మొక్కలు నాటిస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిస్తున్న విశ్వామిత్ర చౌహాన్ ను గుర్తించిన జీనియస్ బుక్ ఆఫ్ రికార్డు వారు 1035 మొక్కలు నాటినందుకు గాను రికార్డులో చోటు కల్పించారు. ఈ రికార్డును నిర్వహకులు సినీ ప్రముఖుడు సుమన్ చేతుల మీదుగా త్యాగరాయ గానసభ కళాక్షేత్రం హైదరాబాద్‌లో అందజేశారు. రికార్డు అందుకున్న అనంతరం విశ్వామిత్ర చౌహాన్ హైదరాబాద్ నుండి తిరుగు ప్రయాణంలో చౌటుప్పల్ మార్గ మధ్యలో ఉన్న మహాత్ముని దర్శించుకొని 1052వ కదంబ మొక్కను చౌహాన్ నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నరసింహ చారి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం చిన్నారి విశ్వామిత్రను మహాత్మా గాంధీ శాలువాతో ఘనంగా సత్కరించి శుభాశీస్సులు అందజేశారు.

# తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ

రుద్రంపూర్, ఏప్రిల్ 20 – ప్రభాతవార్త:

సింగరేణిలో ప్రైవేటీకరణను ఆపాలని ఏప్రిల్ 22 నుండి 25 వరకు మైన్ నుండి జిఎమ్ ఆఫీస్ వరకు పలు డిమాండ్లతో మెమోరాండం ఇచ్చే కార్యక్రమం వాల్ పోస్టర్‌ను టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ పోస్టర్లో ప్రధానమైన డిమాండ్లు "సింగరేణికి నూతన గనులు కేటాయించాలని, అండర్ గ్రౌండ్ గనులు, ఓపెన్ కాస్టులలో ప్రైవేటీకరణను పూర్తిగా నిలిపివేయాలని, రామగుండం రీజియన్లో కార్మికులకు స్వచ్ఛమైన మంచినీరును సరఫరా చేయాలని, కార్మికులు, కుటుంబసభ్యులను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌కు పంపే రెఫరల్ విధానాన్ని సమీక్షించి మెరుగైన విధానాన్ని అమలు చేయాలని, గనులను వేలం వేసే ప్రక్రియను నిలిపివేయాలని, సింగరేణిని కాపాడుకునే విధంగా యాజమాన్యం చర్యలు చేపట్టాలని, బెల్లంపెల్లి ఏరియాలోని మాదారంలో మంచినీటి ఎద్దడి నివారణకై తక్షణ చర్యలు చేపట్టాలని" అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, జాయింట్ సెక్రటరీ వసికర్ల కిరణ్, సెంటర్ కమిటీ మెంబర్ కాగితపు విజయ్ కుమార్, శనిగరపు శంకర్, ప్రసాద్,కంచర్ల శ్రీనివాస్, బ్రాంచ్ సెక్రెటరీలు వర్మ, అశోక్,ఫిట్ సెక్రటరీలు సూరజ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములకు రక్షణ కరువు...

## - కబ్జాలకు గురవుతున్న ఖాళీ స్థలాలు

## - ప్రభుత్వ భూములు కాపాడండి ..పానిశెట్టి వెంకటేశ్వర్లు



పాల్వంచ, ఏప్రిల్ 20 – ప్రభాతవార్త:

వందలు... వేలు కాదు... లక్షలు, కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతోంది... కబ్జా కోరల చేతిలో పడి కనుమరుగవుతోంది.. కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడండి అంటూ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు వేడుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో శ్రీనగర్ కాలనీలో ఆదివారం జరిగిన సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... పాల్వంచ పట్టణం లో చాల విలువైన ప్రభుత్వ భూములను కొందరు అమ్ముకుంటున్న స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. పాల్వంచ పట్టణం లో సుమారు వందల కోట్ల విలువైన 5,6 వందల ఎకరాల ప్రభుత్వ భూములు కేవలం రెవెన్యూ కార్యాలయంలో పేపర్ల మీద తప్ప భౌతికంగా లేవు అని అన్నారు గతం లో రెవెన్యూ శాఖ వారు ప్రభుత్వ భూములు కాపాడాలనే ఉద్దేశం తో ఒక అధికారి పాల్వంచ ప్రభుత్వ భూములను సర్వే చేయించి వాటి అన్నిటికీ ప్రభుత్వ ధనం తో పెన్సింగ్ వేసి ప్రభుత్వ స్థలం అని బోర్డు లు కూడ పెట్టినారు కానీ సదరు అధికారిని వెంటనే పాల్వంచ నుండి బదిలీ చేసినారు ఆ తరువాత ప్రభుత్వ భూమిలో పాతిన బోర్డులు మరియు పెన్సింగ్ ను కొందరు తొలగించినారు కానీ వారి మీద స్థానిక రెవెన్యూ శాఖ వారు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాల ఆశ్చర్యం ఈ విషయం లో ఇది వరకు కూడ చాల సార్లు అధికారాలకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదు.ఒక నిరు పేద వాడు ఒక 50 గజాల స్థలం ఆవుకోని దానిలో చిన్న గుడిసె వేసుకుంటే నాన్ బెల్ కేసు పెట్టి జైలు కు పంపే అధికారులు కొందరు పెద్దలు ప్రభుత్వ భూములు యథేచ్ఛగా అమ్ముకుంటుంటే మాత్రం అటు వైపు కన్నెత్తి కూడ చూడరు పాల్వంచ లో రాజా వారి చేపల చెరువు సినిమా ను తలపించే విధంగా భూములు మాయమౌతున్న అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్ధం కావడం లేదు అని అన్నారు. పాల్వంచ లో గతం లో పరిపాలించిన కాంగ్రెస్, తెరాస ప్రభుత్వ హయంలో అధికారుల సహాయం లో ప్రభుత్వ భూములు మొత్తం వేరొక సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ లు చేసి అమ్ముకున్నారు ఈ విషయం చాల మంది ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదు కొత్తగూడెం సబ్ రిజిస్టర్ గతం లో పని చేసిన వారు ప్రస్తుతం పని చేస్తున్న వారి పై మరియు రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ఎలాంటి భూములకైనా రిజిస్ట్రేషన్ చేయించే ఏజెంట్ల మీద విచారణ జరిపించాలి మరియు ప్రభుత్వ భూములు ఆక్రమించి లేఔట్ లు చేసే వారికీ మున్సిపల్ అధికారులు ఇంటి నెంబర్లు ఇవ్వడం వలన ఆ ఇంటి నెంబర్ ఆధారంగా ప్రభుత్వ భూములు అమ్మకం చేసినారు. కొంత మంది ఘనులు పాల్వంచ లో ముఖ్యంగా 999,817,444,727 లాంటి సర్వే నెంబరు లో 400 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని గతం లో పనిచేసిన జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి, స్థానిక తహశీల్దార్ సర్వే చేసి రిపోర్ట్ ఇచ్చారు. కానీ అది కేవలం కాగితాలకే పరిమితం అయినది ఆ భూములు మొత్తం అమ్ముకున్న పట్టించుకోని అధికారులు పాల్వంచ నవభారత్ లో సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు444 సర్వే నంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమి ప్లాట్లు చేసి అమ్ముతుంటే ఈ విషయాలు చాల సార్లు పత్రికల్లో వచ్చిన స్థానిక అధికారులు మాత్రం ఆ స్థల ల జోలికి పోవకపోవడం చాల అనుమానాలకు తావు ఇస్తుంది భవిషత్ తరాల అవసరాలకు ప్రభుత్వ భూమి ఎంతో అవసరం అని ఇప్పటికైనా ప్రభుత్వ భూములు ఎక్కడ ఎక్కడ ఉన్నాయో పూర్తి గా సర్వే చేసి ఆ భూములన్నీ స్వాధీనం చేసుకోవాలని బీజేపీ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం అన్ని తెలిసి ప్రభుత్వ భూములకు రిజిస్ట్రేషన్ చేసిన రిజిస్ట్రేషన్ అధికారుల మీద మరియు వారికీ సహకరించిన మున్సిపల్ అధికారుల మీద విచారణ జరపాలి దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నాం పాల్వంచ లో ఇల్లు లేని సుమారు 3500 పేద కుటుంబాల వారు గత ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూమ్ ల కోసం దరఖాస్తు చేసుకున్నారు అలాంటి ఇల్లు లేని పేద వారికీ కుటుంబానికి ఒక వంద గజాల స్థలం ఇవ్వాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో భట్టు నరేష్, మాదారపు లక్ష్మణ్, ధరావత్ నరేష్, మాలోత్ ప్రశాంత్, పవన్, కిరణ్, కిట్టు ,భట్టు అశోక్, రెడ్డిలు పాల్గొన్నారు.




## మండలంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

చంద్రగొండ ప్రభాతవార్త :



మండలంలోని పలు గ్రామాలలో క్రైస్తవులు ఘనంగా ఈస్టర్ వేడుకలు ఆదివారం నిర్వహించుకున్నారు అందులోనే భాగంగా గానుగపాడు సీఎస్ఐ చర్చి నందు పాస్టర్ రెవరెండ్. ఆండ్రోస్ ఈస్టర్ పండగ ను గూర్చి విశ్వాసులకు బోధించిన ముఖ్యముగా పాపుల కోసం తన ప్రాణాన్ని అర్పించి మూడవరోజు లేచిన ఏసుప్రభును గూర్చి వివరించినారు ఈ సందర్భంగా శనివారమే మందిరాలను మావిడి దోరణాలు మల్లె పూలతో ప్రార్థన మందిరాలను అలంకరణ తో చర్చిలను ముస్తాబు చేసి తిరిగి లేచిన దేవుని ఆరాధించి. సంతోషం తో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినారు.



# పేద ముస్లింల హితం కోసమే వక్ఫ్ చట్ట సవరణ

## - బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి, కమిటీ సభ్యురాలు మోనిక సుంకర

పాల్వంచ, ఏప్రిల్ 20 – ప్రభాతవార్త:





వక్ఫ్ బోర్డుకి వేలకోట్ల రూపాయల ఆస్తులు ఉన్న వాటి ఆదాయం పేద ముస్లింలకు దక్కట్లేదని, బిజెపి రాష్ట్ర నాయకురాలు, వక్ఫ్ కమిటీ సభ్యురాలు మోనిక సుంకర అన్నారు. పేద ముస్లింల హితం కోసమే చట్ట సవరణ చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఆదివారం పాల్వంచ క్రితుంగా రెస్టారెంట్లో జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాశాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ వ్యాప్తంగా ఐదు లక్షల కోట్ల విలువగల ఆస్తులు ఉన్నాయని వాటినుండి ఎంత ఆదాయం వస్తుందో సీఎం రేవంత్ రెడ్డి, మజ్లిస్ అధినేత అల్లావుద్దీన్ ఓవైసీ వెల్లడించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో వక్ఫ్ బోర్డ్ ఆస్తుల ద్వారా ఎంత మంది పేదలకు న్యాయం జరిగిందో తెలపాలని డిమాండ్ చేశారు. చట్ట సవరణ ఏ వర్గానికి, మసీదుల నిర్వహణ వేరు, వక్ఫ్ భూముల నిర్వహణ వేరని, ఈ రెండిటిని కలిపి చెప్పుతూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయవద్దని హితవు పలికారు.వక్ఫ్ బోర్డు పరిధిలో మసీదులు ఉండవని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రభారీ యాపా సీతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాసరావు,కుంజా ధర్మ, మధుసూదన్, సలీం, జల్లారపు శ్రీనివాస్, పసుమర్తి సతీష్, పున్నం బిక్షపతి, రాపాక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్ అడుగుజాడల్లో యువత పనిచేయాలి

ఆళ్లపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త:

మండల పరిధిలో నీ కొమరం భీమా ఆశయాలను నేటి యువతకు ఆదర్శంగా ఆదివాసి గిరిజనులకు హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన కొమరం భీమ్ విగ్రహావిష్కరణ కొరకు ఏర్పాటు చేస్తున్నామని ముగ్గు కూడా పోయించామని మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆదివాసి కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి మండల అధ్యక్షులు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కొమరం భీం ఆదివాసుల ఆశాజ్యోతి అని ఆదివాసి హక్కుల కోసం నిజాం ప్రభుత్వాన్ని గడగడలాడించిన వీరుడని జల్ జంగిల్ నీరు అడవి భూమి అనే నినాదంతో ఆదివాసి హక్కులను కాపాడటానికి తన ప్రాణాలను లెక్కచేయకుండా ఎన్నో పోరాటాలు త్యాగాలు చేశారని చివరకు తన ప్రాణాలను అర్పించిన మహా నాయకుడు అని కొమరం భీమ్ చరిత్ర ఎంత చెప్పినా తనువు తీరదని నేటి యువత కొమరం భీమ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలంటే కొమరం భీం యొక్క ఆశా సాధనలు తెలియాలంటే మన ఆదివాసులు పూర్వీకులు కుటుంబంలో ఉన్న యువతకు ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా మనం కృషి చేయాలని సమాజంలో అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడి సమానత్వ హక్కుల కోసం పోరాడాలని దేశాభివృద్ధి ముందుకు వెళ్లాలంటే యువత ముందంజలో ఉండాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హనుమంతు మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య మాజీ సర్పంచ్ కోటేశ్వరరావు ఈసం సాంబశివరావు జిల్లా కార్యదర్శి జోగా రాంబాబు ఊకే కిషోర్ కొజ్జా పగడయ్య తదితరులు పాల్గొన్నారు.



## జేఈఈలో తాపీమేస్త్రీ కుమారుడి ప్రతిభ...

### - ఆలిండియాస్థాయిలో 385వ ర్యాంక్

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 20 – ప్రభాతవార్త:

తాపీమేస్త్రీ కుమారుడు జేఈఈ మెయిన్స్ పరీక్షలో ఆలిం డియా ర్యాంక్ సాధించాడు. మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లికి చెందిన బోగి లక్ష్మయ్య, విజయలక్ష్మీ దంపతులకు ఇద్దరు కుమారులు. తండ్రి తాపీమేస్త్రీగా పనిచేస్తూ పిల్లలను ప్రైవేట్ కళాశాలల్లో చదివిస్తున్నాడు. పెద్ద కుమారుడు సంతోష్ కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివాడు. ఇటీవల జేఈఈ మెయిన్స్ పరీక్ష రాయగా, ఆలిండియా స్థాయిలో 385 ర్యాంక్ వచ్చింది. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు, కళాశాల అధ్యాప కులు అభినందించారు.



# జిల్లాలోకి ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోండి

**- అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**- ముదిగొండ మండలంలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో**

**కేజీబీవి, వల్లభి చెక్ పోస్ట్‌లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**



**ముదిగొండ (ప్రభాతవార్త):**

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో బాలికలకు మెరుగైన వసతులతో విద్యా బోధన అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం గ్రామంలో కేజీబీవి, వల్లభి సరిహద్దు చెక్ పోస్ట్ లను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి కేజీబీవీలో అందిస్తున్న భోజనం, విద్యా బోధన, వసతుల వివరాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేజీబీవీ నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అంతకుముందు వల్లభి షేర్ మహమ్మద్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మన జిల్లాలోకి ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రవాణా జరిగేందుకు వీలు లేకుండా చేయాలని అన్నారు, పకడ్బందీగా నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# వక్ఫ్ బోర్డ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా సిపిఎం, ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**బోనకల్, ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా బోనకల్ మండల కేంద్రంలో బోసు బొమ్మ సెంటర్ వద్ద ఆదివారం ర్యాలీ మరియు నిరసన కార్యక్రమాన్ని సిపిఎం మండల కమిటీ మరియు ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ చట్ట వ్యతిరేక నిరసన కార్యక్రమం లో సిపిఎం డివిజన్ కమిటీ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరించడం ద్వారా బిజెపి ప్రభుత్వం యొక్క ఆర్ఎస్ఎస్ భావాలు బయటపడ్డాయని, పూర్వం ముస్లిం రాజులు ముస్లిమ్స్ యొక్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారి భవిష్యత్తు తరాల కోసం కొన్ని ఆస్తులను కేటాయించిందని వాటిపై కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి హక్కు లేదని అటువంటి ఆస్తుల పై చట్ట సవరణ చేసి హిందువులను వక్ఫ్ బోర్డులో సభ్యులుగా చేర్చి ఆ చట్టాన్ని నిర్వీర్యం చేయుటకు కుట్ర పన్నినదని విమర్శించారు. జిల్లా రాజకీయ విద్యా విభాగం నాయకులు పల్లా కొండలరావు మాట్లాడుతూ భారత దేశం లౌకిక రాజ్యమని ఈ దేశంలో అన్ని మతాలవారు సమానమని రాజ్యాంగం తెలియజేస్తుందని కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతాల మధ్య ఉన్న ఐక్యతను చెడగొట్టి మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తుందని దుయ్యబట్టారు. బోసు బొమ్మ సెంటర్ వద్ద ఉన్న మజీద్ మొలిసాబ్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు చట్టసవరణను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. మాకు మద్దతుగా నిలిచి సంఘీభావం తెలిపినటువంటి సిపిఎం నాయకులకు ముస్లిం నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, మండల కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సునీత, పిల్లలమర్రి వెంకట అప్పారావు, తెల్లాకుల శ్రీనివాసరావు, కందికొండ శ్రీనివాసరావు, దొండపాటి సత్యనారాయణ, గుగులోతు నరేష్, నోముల పుల్లయ్య, కూచిపూడి మురళి, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, ఉప్పర శ్రీను, చలమల హరికిషన్ రావు, గండు సైదులు, చేపూరి వెంకటేశ్వర్లు, బొప్పాల రమేష్, యేసుపోగు బాబు మరియు ముస్లిం నాయకులు బుజ్జి మేస్త్రి, ఎస్.కె మోలాలి, ఎస్ కె సిలార్, ఎస్ కే బాబు, ఎస్.కె మదర్ సాహెబ్, ఎస్కే జమీల్, ఎస్కే నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



# కామేపల్లిలో వైభవంగా ఈస్టర్ డే వేడుకలు





**కామేపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో క్రైస్తవ సోదరులు ఈస్టర్ డే వేడుకలను ఆదివారం అత్యం త భక్తిశ్రద్ధలతో,ఆనందోత్స వా లతో నిర్వహించారు.లో కరక్షకుడైన ఏసుక్రీస్తు ప్రపంచ మానవాళి పాప విమోచనకై తన 33వ ఏటా శిలువపై సజీ వ మరణం పొంది మూడవ రోజు తిరిగి లేవడంను పురస్క రించుకొని వేడుకలను కన్నుల పండుగగా జరుపుకున్నారు. వేడుకలను పురస్కరించుకొని చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.క్రీస్తు పునరు తానం సందర్భంగా రూపొందిం చిన గీతాలను ఆలపించా రు.కామేపల్లి ఆర్.సి.యం చర్చి,పరిశుద్ధ పౌలు దేవాల యం,కొత్తలింగాల అద్భుత బాలయేసు దేవాలయం,గోపా లపురం నిరీక్షణ మందిరం, కల్వరి గ్రేస్ మినిస్ట్రీస్,జోగ్గూ డెం హోలీ ప్రేయర్ చర్చి లో జరిగింది.ప్రత్యేక ప్రార్థనల కు హాజరైన క్రైస్తవ సోదరుల కు ఈస్టరే విశిష్టతను బ్రదర్ కార్తీక్,వివారణ గురువులు రెవ.రెండ్ మ్యారియో, ఫాస్టేట్ ఛైర్మెన్ వెంకటరత్నం ,మేరీ లు వివరించి క్రీస్తు సందేశంను ఇచ్చారు.జీసస్ సందేశానికి అనుగుణంగా క్రమశిక్షణతో మెలిగి ఆదర్శంగా జీవించాలని ఆకాంక్షించారు.అదే విధంగా మండల వ్యాప్తంగా వివిధ చర్చిలలో ఈస్టర్ డే వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పంతులు శీలపా క వీరభద్రం,శీలపాక శేషయ్య, చిప్పలపల్లి పుల్లయ్య, శీలపాక మహేష్, మార్కపూడి రాంబా బు,బుట్టి గోపి,ఇలవరపు రాం బాబు, బుట్టి ప్రభాకర్,పాస్టర్లు ఎన్నమాల శ్యాంసుందర్, జా టోత్ జాయ్ లూసీ, ఎస్.యోహాన్,డి.ప్రభుదాస్, కొత్తగట్టు ఏలీషా శ్రీనివాస్, వి.జాన్సన్, డి.సుందరం, సంఘపెద్దలు పగిడిపల్లి ప్రభాకర్, అంతోటి అచ్చయ్య, వై.శాంతయ్య, ఎ. నిర్మ, వై.సుశీల,డానియేల్, బియ్యని జీవరత్నం, దోమల బాలశౌరి, వై.జ్ఞానమ్మ. వై.చల్లమయ్య, నూకల కుమారి, ముత్తమ్మ, మాగంటి నాగమణి, చిప్ప లపల్లి మంగతాయి, కురం రాంబాయమ్మ, చిలుముల ఉపేంద్రమ్మ, మాధవి, సునీత, షాహిని, కీర్తి, నాగలక్ష్మి, స్వరూప, బన్నీ తదితరులు పాల్గొన్నారు.కాగా ఈస్టర్ డే వేడుకలను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.క్రైస్తవ సోదరులకు, పేదలకు పండ్లు, స్వీట్లను కూ డా పంపిణీ చేశారు.






# నేడు మధిరలో మెగా జాబ్ మేళా

**మధిర ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**

మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ కళ్యాణ మండపంలో సోమవారం మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నారు. నియోజకవర్గంలోని 5వేల మందికిపైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పించడానికి నిర్వహించే ఈ జాబ్ మేళాకు రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుంచి 80 ప్రైవేటు కంపెనీలు రానున్నాయి. జాబ్ మేళా కు హాజరయ్యే అభ్యర్థులను వారి విద్యా అర్హతను బట్టి ఆ కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తారు. ఉద్యోగాల కోసం ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేస్తారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారధ్యంలో జరిగే ఈ మెగా జాబ్ మేళాకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. గత వారం రోజుల నుంచి మెగా జాబ్ మేళాకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయా గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు వాల్ పోస్టర్లు అంటించి, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి విస్తృతంగా ప్రచారం చేశారు. అభ్యర్థుల పేరు నమోదు కోసం ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ ను కూడా ఏర్పాటు చేశారు. మధిరలో నేడు జరిగే జాబ్ మేళాకు నియోజకవర్గంలో నుంచి వేల సంఖ్యలో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతీ యువకులు రానున్న నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**- అన్నదానం సేవా కార్యక్రమాలు చేసిన శ్రేణులు**



**మధిర ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**

పేద ప్రజల సంక్షేమం కోసం తపించే దార్శనికుడు చంద్రబాబు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ అన్నారు. ఆదివారం ఏపీ సీఎం చంద్రబాబు జన్మదిన్ని ను పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేక్ ని కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజల సంక్షేమ కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రజానాయకుడు చంద్రబాబు అన్నారు. ఈ నాటి యువత విదేశాల్లో తమ వృత్తుల్లో రాణిస్తూ బంగారు భవిష్యత్తు సాధిస్తున్నారంటే అది చంద్రబాబు చలవే అన్నారు. రానున్న కాలంలో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవాన్ని సంతరించుకునే దిశగా రాష్ట్రంలో పార్టీ దినదినం ప్రజాదరణను పొందుతున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ 177191 సభ్యత్వాలు కలిగివుండన్నారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న సమగ్ర అభివృద్ధి, పేదప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న అకుంఠిత దీక్ష, తెలంగాణ ప్రజలు కూడా గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ సంస్థాగతంగా పటిష్టమైన నిర్మాణంతో తెలంగాణ ప్రజల ముందుకు వస్తుందని రామనాథం ఆశాభావం వ్యక్తం చేసారు. టిడిపి రాష్ట్ర కార్యాలయం నుండి వచ్చిన సభ్యత్వ నమోదు కార్డులను డాక్టర్ రామనాథం లాంఛనంగా కార్యకర్తలకు పంపిణీ చేసారు. అనంతరం పేదలకు అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# భూ భారతితో సమస్యలకు పరిష్కారం

-రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం

-సాదా బైనామా దరఖాస్తులకు పరిష్కారం

-గ్రామస్థాయిలో పాలనాధికారి

-ఆదివాసి చట్టాలకు ఇబ్బంది లేదు

-అవగాహన సదస్సులో కలెక్టర్, ఎమ్మెల్యే

**ఇల్లెందు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టంతో రైతాంగ సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆదివారం మండలంలోని బొజ్జాయిగూడెంలోని ఎస్ఎస్ గార్డెన్స్ లో భూభారతిపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రైతాంగ గతంలో సరైన చట్టం లేక రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుత భూ భారతి చట్టంతో రైతులు తమ భూ సమస్యలకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఉన్న సత్వరమే పరిష్కారం అయ్యే విధంగా భూభారతిలో అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ధరణి పోర్టల్ లో తప్పుల సవరణకు రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు ఆ ఇబ్బందులు ఉండవన్నారు. భూ భారతి చట్టంపై రైతులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సర్వే నెంబర్లు, గట్టు పంచాయతీలతో రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం ఉండేది కాదని, ఇప్పుడు ఆ సమస్యలను గ్రామస్థాయిలోని పాలన అధికారి విచారణతో పరిష్కారానికి మార్గం సులభం కానున్నదని తెలిపారు. జిల్లాలో 9 లక్షలకు పైగా సాదా బైనామా పెండింగ్ కేసులు ఉన్నాయని, ఇప్పుడు భూభారతితో పూర్తిస్థాయి విచారణ చేపట్టి వాటికి పరిష్కారం చూపిస్తామని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేపట్టి రైతులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. ఇంటి స్థలాలు, వ్యవసాయేతర భూములకు సంబంధించి భూభారతిలో చట్టం తీసుకొచ్చారని, ఈ చట్టం ద్వారా సంవత్సరాల తరబడి ఇబ్బంది పడుతున్న వారికి న్యాయం జరుగుతుందన్నారు. రైతులకు అందించే పాస్ పుస్తకాలలో రైతుకు సంబంధించిన భూమి మ్యాప్ సైతం పొందుపరచడం జరుగుతుందని, దీనివల్ల ఒకే స్థలాన్ని పలువురికి అమ్మే మోసపూరిత వ్యక్తులకు చెక్ పడనుందని తెలిపారు. భూభారతి చట్టంతో ఆదివాసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని, భూ భారతి ఆదివాసి చట్టాలకు అనుగుణంగా భూభారతి పోర్టల్ ను రూపొందించడం జరిగిందన్నారు ఆదివాసీలు ఎటువంటి అపోహలకు గురికా వద్దన్నారు. భూభారతి పోర్టల్ పూర్తిగా ప్రభుత్వమే నిర్వహిస్తుందని, గతంలో ధరణి పోర్టలను ప్రైవేటు సంస్థ నిర్వహించడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొవడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త చట్టం భూ భారతితో రైతుల భూ సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. భూ సంబంధిత సమస్యలతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, ఇటువంటివి తలెత్తకూడదనే, ప్రభుత్వం కొత్త చట్టం తెచ్చిందని తెలిపారు. భూ సమస్యలు మార్పులు, చేర్పులు, మ్యుటేషన్, ఇతర సమస్యలకు ఈ భూభారతి చట్టం పరిష్కారం చూపుతుందన్నారు. ఈ చట్టం రైతులకే మాత్రమే కాదని, ఆఫీసర్లకు కూడా ధైర్యం ఇచ్చిందని తెలిపారు. సమస్య ఎంత తీవ్రమైనదైనా నాలుగు అంచెల్లో పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ చట్టంపై రైతులు, ప్రజలు అవగాహన కల్పించేందుకే సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధు, డిఎల్పిఓ రమణ, తహసిల్దార్ కోట రవికుమార్, ఎంపీడీఓ దన్ సింగ్, రైతులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, యువజన విభాగం, మహిళా విభాగం, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.






# 25 నుంచి మూటాపురంలో శ్రీవీరన్నస్వామి జాతర

-జాతరను విజయవంతం చేయండి

-రావెళ్ళ కృష్ణారావు, వంశీయులు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్తః**





కోరిన వారి కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతూ భక్తుల హృదయాలలో కొలువైవున్న అత్యంత మహిమాన్వితుడుగా పేరొందిన దాదాపు మూడు వందల ఏళ్ళ చరిత్ర కల్గిన మూటాపురంలోని శ్రీ వీరన్నస్వామి దేవాలయం నందు ఈ నెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మూడు రోజుల పాటు అత్యంత కన్నుల పండుగగా జాతర జరుగనున్నది. ఈ జాతర కోసం శ్రీవీరన్నస్వామి దేవాలయం కమిటీ భక్తులకు ఏమాత్రం అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల వసతులు, సౌకర్యాలను ఏర్పాటు చేసారు. మూడు రోజుల పాటు జరిగే ఈ జాతరలో శ్రీవీరన్నస్వామికి ప్రతి రోజు భక్తులు బోనాలు సమర్పిస్తారు. వందలాది మంది మహిళలు బోనాలను నెత్తికి ఎత్తుకుని శ్రీవీరన్నస్వామి నామస్మరణ చేస్తూ గ్రామ వీధులలో తిరుగుతూ శ్రీస్వామి వారి ఆలయం వరకు ప్రదర్శనగా వెళ్తారు. ప్రతి రెండేళ్ళకొక పర్యాయం మూడు రోజుల పాటు జరిగే శ్రీవీరన్నస్వామి జాతరకు కూసు మంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, ముదిగొండ మండలాల నుంచే కాక, కోదాడ, సూర్యాపేట, నల్గొండ జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్దఎత్తున ప్రభబండ్లు కట్టుకుని అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీవీరన్న స్వామి జాతరకు తరలి వస్తారు. శ్రీ వీరన్నస్వామి జాతరకు అధికసంఖ్యలో భక్తులు తరలి వచ్చి శ్రీ వీరన్నస్వామి ఆశీస్సులు పొంది శ్రీస్వామి వారి కృపకు పాత్రులు కావాలని శ్రీవీరన్నస్వామి దేవాలయం కమిటీ ఛైర్మన్ చావా కోటయ్య, శ్రీవీరన్నస్వామి వంశీయులు రావెళ్ళ కృష్ణారావు చెప్పారు. శ్రీవీరన్నస్వామి జాతరలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జాతరను విజయవంతం చేయాలని వారు కోరారు.





# రామయ్య సేవలో రాష్ట్ర డీజీపీ సీ.వీ. ఆనంద్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (డీఐజీ) సీ.వీ.ఆనంద్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, జిల్లాలోని పలువురు పోలీసు ఉన్నతాధికారులు, పట్టణ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు భద్రాద్రి కల్వకుంట్ల కవిత పర్యటన

**భద్రాచలం, ప్రభాతవార్త :**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుమార్తె, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు భద్రాచలంలో పర్యటించుచనున్నారు. ఉదయం 9 గంటలకు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనం చేసుకోనున్నారు. దర్శనం తరువాత హరిత టూరిజం నందు బీఆర్ఎస్ నేతలతో సమావేశమవ్వనున్నారు. అనంతరం మణుగూరుకు పయనమవ్వనున్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందె లో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చక స్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# ముడి పామాయిల్ కుళ్ళుతున్నది

(మొదటి పేజీ తరువాయి..)

గడచిన మూడు రోజులుగా పెద్దఎత్తున నిల్వపడ్డ ఎఫ్ఎఫ్బి కుళ్ళిపోతున్నది. పెద్దమొత్తంలో ముడి పామాయిల్ దిగుమతులు (ఎరైవల్స్) ఏమైనా ఉన్నాయా అంటే అదీలేదు. ఉన్న కాస్త ఫ్రూట్‌ని కూడా సకాలంలో క్రష్ చేసుకోలేక యూనిట్లు చతికిల పడుతున్నాయి. ఈ వార్తతో పాటు జతపరచిన ఫోటోని గమనిస్తే పచ్చిసరుకు ఎంతగా నాశనమైందో గమనించవచ్చు.

### ఎందుకింత నిల్వపడి కుళ్ళుతున్నది

మొన్నీమధ్యన ఆంధ్రా సరుకు రికవరీ పరిశీలనకోసమని 800 టన్నులకు పైగా అశ్వారావుపేటలో ప్రయోగాత్మకంగా క్రషింగ్ చేశారు. ఐతే ఆ రాష్ట్ర రైతులకు మనం ఇలా సాయపడాల్సిందే. ఇందులో తప్పేంలేదు. కానీ అప్పారావుపేట యూనిట్ మైంటెనెన్స్ కారణంగా షట్‌డౌన్ లో ఉండగా, కేవలం అశ్వారావుపేట యూనిట్ ఒక్కటే రన్నింగ్ సాగుతున్న పరిస్థితిలో ఈ ఎక్స్‌పిరమెంట్స్ చేయడం ఇబ్బందిని తెచ్చిపెట్టిందంటున్నారు. కొద్దిరోజులుగా పడుతున్న అకాల వర్షాలకు స్థానిక తోటల్లోంచి ఫ్రూట్ రావడం పెరిగింది. అటు ఆంధ్రావాళ్ళ ఎఫ్ఎఫ్బి ని ప్రాసెస్ చేయడంతో ఓ మూడురోజుల కాలం దానికి పోయింది. ఇలాంటి పర్యవసానాల వల్ల అశ్వారావుపేటలోనే నిల్వలు పేరుకుపోవడం మొదలై దాని ప్రబావం అప్పారావుపేట మీద పడిందనేది నిర్వివాదాంశం. ప్రస్తుతం 1500 టన్నులకు పైగా నిల్వలు మగ్గిపోతున్నాయి. దీనికితోడు అడపాదడపా పడుతున్న వర్షాలు, దరిమిలా విపరీతంగా పెరిగిపోయిన ఉష్ణోగ్రతలు పండుని మరింత మగ్గించేసి సర్వనాశనం చేస్తున్నాయి. ఇందులో అసలు సారమే లేకుండా పోయిందని బయటికి వస్తున్న సమాచారం. పామాయిల్ క్రషింగ్ విభాగంలో 24 గంటలకు మించి ఎఫ్ఎఫ్బి ని గానుగ ఆడకుండా నిల్వపెట్టకూడదు. అలా జరిగితే గానుగ ద్వారా వచ్చే క్రూడ్‌పామాయిల్ (సిపిఓ) లో "ఎఫ్ఎఫ్ఎ" ఫ్రీఫ్యాటీఏసిడ్స్ పెరిగిపోతాయి. అలా పెరిగితే మన సరుకుని కొనేట్రేడర్లు తక్కువ ధరకు బేరాలాడతారు. మనమూ ఏదో రేటుకి వదిలించుకోక తప్పని పరిస్థితి వస్తుంది. ఇది కొత్త విషయం కాదు. అందరికీ తెలిసిందే. పొరుగున ఉన్న నవభారత్ లో కూడా ఇలానే సరుకు పాడవుతుందంటూ కొందరు సన్నాయినొక్కులు నొకుతున్నారు. వాళ్ళా కొవ్వునుంచి ఉప ఉత్పత్తులు తయారు చేసుకుంటారు. అందుకు ఆ ప్రైవేటు యాజమాన్యాల దగ్గర యూనిట్లున్నాయి. మరి మనకేముంది. ఒక సిపిఓ తీయడం తప్ప.

### అప్పారావుపేట అసలు సామర్ధ్యమెంత ?

ఫ్యాక్టరీ మొదట్లో ఇది 30టన్నులతో మొదలయింది. తర్వాత మరో 30టన్నులకు విస్తరించారు. ప్రస్తుత వార్షిక మైంటెనెన్స్ పూర్తికానందున, మొదట స్థాపించిన 30టన్నుల యూనిట్ మాత్రమే పనిచేస్తున్నది. రెండవ లైన నిర్వహణ చేతికి అందనందున దాన్నుంచి సేవలు లేనేలేవు. కాబట్టి కేవలం ఒక లైన్ ఇంత ఫ్రూట్‌ని ఆడాలంటే సాధ్యపడే పరిస్థితి లేదు. ఈసందర్భంగా ఫెడరేషన్ పెద్దలకు ఒక సూటి ప్రశ్న. ఇంతకీ ఈ యూనిట్‌లో 60 టన్నుల సామర్ధ్యమా లేక దాన్ని 90టన్నులకు విస్తరించారా ? ఈ విస్తరణ జరగలేదని, ఈమధ్య దీని పేరుతో సాగిన టెండర్ ప్రక్రియ, ఎగ్రిమెంట్లు, రూ.25కోట్లకు పైగా బిల్లుల చెల్లింపులు..ఈ కాగితాల్లోకి వెళ్ళి చూస్తే అసలు నిజాలు బయటపడతాయని ప్రచారం ఉదృతంగా సాగింది. ఈ క్రమంలో అసలిందులో దాగున్నదేంటో తెలుసుకోడానికి ప్రబాతవార్త ఆర్‌టిఐ కింద దరఖాస్తు చేసి చాలా రోజులైంది. 90టన్నులకు పెంచుతూ జరిపినట్లు చెబుతున్న లావాదేవీల తాలూకు అగ్రిమెంట్ కావాలని అందులో అడిగాం. మరెందుకో తెలియదు టిఎస్ ఆయిల్‌ఫెడ్ ఇప్పటిదాకా దీనిపై స్పందించలేదు. ఇస్తామనో..ఇవ్వలేమనో చెప్పాలి కదా. పైగాఈ సమాఖ్య రైట్‌టుఇన్‌ఫర్‌మేషన్ చట్ట పరిధిలోకి వస్తుంది. ఏదో ఓ సాకు చూపి తప్పించుకోడానికి వీల్లేదు. చూడాలి ఏం జరుగుతుందో.,ఏరోజుకైనా వాళ్ళకి ఆ సమాచారం ఇవ్వక తప్పదు. రోజులెప్పుడూ ఒకేలా ఉండవు కదా.

### తక్షణం రిఫైనరీ మంజూరుకు ప్రయత్నించాలి

ఇలాంటి సమస్యలవల్ల భారీ నిల్వలు పేరుకుపోవడం వల్ల సిపిఓ ధరలు విపరీతంగా పడిపోతాయని తెలంగాణా ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్‌పాం గ్రోయర్స్



సొసైటీ ఆందోళన వ్యక్తం చేసింది. అధ్యక్ష కార్యదర్శులు తుంబూరు ఉమామహేశ్వరరెడ్డి, కె.పుల్లయ్య, ఇతర ప్రముఖులు చెలికాని సూరిబాబు, చెలికాని వెంకటరావుల బృందం ఆదివారం సాయంత్రం ఫ్యాక్టరీని సందర్శించి కుళ్ళిన ముడి పామాయిల్‌ని పరిశీలించింది. ఇంతపెద్ద మొత్తంలో ఇక్కడ సిపిఓ ఉత్పత్తి జరుగుతుంటే.,రిఫైనరీ ఎక్కడో పొటన్షియాలిటీ లేని చోట పెట్టడం హాస్యాస్పదంగా ఉన్నదని, అదే ఈ యూనిట్ ఇప్పుడు అందుబాటులో ఉంటే.,సిపిఓ లోని ఎఫ్ఎఫ్ఎ తో మార్కెటింగ్ ఇబ్బందులు ఉండేవి కాదని, ఇప్పటికైనా పాలకులు ఈ వైపుగా కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

### కొవ్వు అధికంగా లేదు: ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్

ముడి పామాయిల్ కుళ్ళుతున్నప్పటికీ, సిపిఓ లో మాత్రం కొవ్వుశాతం (ఎఫ్ఎఫ్ఎ) ప్రమాదకర స్థాయిలో మాత్రం లేదని యూనిట్ మేనేజర్ కళ్యాణ్ వివరించారు. ప్రబాతవార్తతో ఆయన మాట్లాడుతూ ఎటొచ్చీ 7శాతం దాటితేనే ఇబ్బంది ఉంటుందని, కానీ ఇక్కడ 4శాతమే నమోదయిందన్నారు. 1500 టన్నుల నిల్వఉన్నమాట నిజమని, రెండుమూడు రోజుల్లో అదంతా క్రష్ అయిపోతుందని ఆందోళనపడాల్సిన అవసరం లేదని అన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్



## టిడిపి జిల్లా కార్యాలయంలో.. ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను టిడిపి జిల్లా కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నగరంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నగరంలోని రెండవ డివిజన్ పాండురంగాపురం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 2.3.4 డివిజన్లకు సంబంధించిన పాండురంగాపురం సెంటర్లో కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు మాజీ అధ్యక్షులు రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు హాజరై తెలుగుజాతి ముద్దుబిడ్డ తెలుగు ప్రజల ఆశాజ్యోతి యావత్ భారతదేశానికి మార్గదర్శకులు నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు తెలంగాణలో రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని మే 15 కల్లా అన్ని కమిటీలు పూర్తి చేస్తామని కూరపాటి తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతు నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు గుత్తా సీతయ్య అడహాకు కమిటీ కమిటీ సభ్యులు వడ్డె విజయ్ శ్రీనివాస్ గౌడ్ గుండె పిన్ని నాగేశ్వరావు మేకల సత్యవతి సవులం లావణ్య నల్లమల శ్రీనివాస్ కృష్ణమాచారి కటిక నారాయణ మునగపాటి సంపత్ తిగుళ్ల రమణ పలసం వెంకటేశ్వర్లు కోవెలమూడి జగదీష్ సీతారామయ్య టీవీ రాజు ముమ్మడి వెంకట నరసయ్య పుచ్చకాయల ఝాన్సీ నిర్మల రమాదేవి వాడపల్లి బిక్షపతి మీగడ రామారావు గుడి పూడి నాగేశ్వరావు మేడ శ్రీనివాస్ డివిఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సర్వజ్ఞ స్కూల్లో చిన్నారుల ప్రతిభకు వేదికైన స్పార్కిల్స్ డే

ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 20, ప్రభాత వార్త:



ఖమ్మం సర్వజ్ఞ స్కూల్ లో శనివారం ప్రీప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే సర్వజ్ఞ స్పార్కిల్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం ఎన్ఆర్ఎ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బయ్యన్న బాబు , మాంటిస్సోరి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ సుధాకర్ ,2 టౌన్ సి.ఐ బాలకృష్ణ విచ్చేశారు. సర్వజ్ఞ విద్యా సంస్థల డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్ర కుమార్, నీలిమ ప్రిన్సిపల్ పవిత్ర ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# భట్టి ఇలాఖాలో పేట్రేగిపోతున్న ఫైనాన్స్ ఆగడాలు

(మొదటి పేజీ తరువాయి..)

చివరికి ఆత్మహత్యలు చేసుకుని ప్రాణాలు కోల్పోతున్న అభాగ్యుల పరిస్థితి నెలకొంది నియోజకవర్గంలో బోనకల్, చింతకాని ,మధిర మండలలో మైక్రో ఫైనాన్స్ ,ఫైవ్ స్టార్ కంపెనీలకు సంబంధించినటువంటి ఆఫీసులు పుట్టగొడుగుల వెలిశాయి తీసుకున్న అప్పు కంటే అధిక మొత్తంలో వడ్డీ కట్టే వరకు తీవ్రమైన చిత్ర హింసలకు గురి చేస్తున్నారు అంతేకాకుండా చస్తే చావు లేకపోతే అప్పు కట్టాల్సిందే అంటూ మనస్థాపానికి గురి చేస్తున్నారు ఇదే క్రమంలో వందనం గ్రామానికి చెందిన కంసాని విజయలక్ష్మి ్మ తన భర్తకు యాక్సిడెంట్ అయితే చికిత్స నిమిత్తం 2019లో ఇంటి కాగితాలు కుదవపెట్టి రూ.2,50,000 ఫైవ్ స్టార్ ఫైనాన్స్ నుంచి డబ్బులు తీసుకోవటం జరిగింది తీసుకున్న తర్వాత అప్పు కడుతుంటేనే ఫైనాన్స్ వేధింపులకు భర్త ఆత్మహత్య చేసుకోగా, తీసుకున్న డబ్బును విడతల వారీగా రూ.3 లక్షల వరకు చెల్లించటం జరిగిందని బాధితురాలు విజయలక్ష్మి ్మ తెలిపారు అయినా గాని ఇంకా అప్పు తీరలేదు మీరు ఇంకా కట్టాలని ఫైనాన్స్ వారు వేధిస్తుంటే ఇదేంటని నేను ప్రశ్నించినందుకు వారం తర్వాత రూ.4.50 లక్షలు చెల్లించాలని హుకుం జారీ చేసి బెదిరింపులకు పాల్పడటం జరిగిందన్నారుదినిపై బాధితురాలు పోలీసులను కలవడంతో 4,50,000 అని చెప్పి మేము ఆఫీస్ దగ్గరికి వెళ్తే ఆ మొత్తాన్ని రూ.6 లక్షల పెంచటం తో నేను నా కుటుంబ సభ్యులు కలిసివెళ్లి కంపెనీ ముందు నిరసన.. తెలుపుతుంటే చివరికి రూ.50 లక్షలు చెల్లించి సెటిల్ చేసుకోవాలని లేనిపక్షంలో ఇల్లును వేలంపాట వేసి జప్తు చేస్తామని ఫైనాన్స్ యాజమాన్యం తరచూ బెదిరిస్తున్నారన్నారు అంతేకాకుండాడబ్బులు చెల్లించడం లేదని ఇంటికి తాళాలు వేయడం, ఇంటిముందు ఈ ఇల్లు ఫైవ్ స్టార్ ఫైనాన్స్ కంపెనీ వాళ్ళది అంటూ పేర్లు రాయటం అర్ధరాత్రి వీడియోకాల్స్ చేయడం వంటివి చేస్తుంటే నేను పోలీసులకు చెప్పిన గాని పట్టించుకోవడం లేదని, ఆమె అన్నారు కనీసం వారిపై కేసులు నమోదు చేయడం లేదని డీజీపీ ఆఫీసు వెళ్లానని అక్కడ కార్యాలయం సిబ్బంది లోపల అనుమతించకపోవడంతో ఆఫీసు ముందే నిరసన తెలిపినానని ఆమె తెలిపారు అదేవిధంగా బోనకల్లు మండలం గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఇసంపల్లి సైధ అనే నిరుపేద కుటుంబం ఫైనాన్స్ వారు పెట్టిన వేధింపులు తాళలేక పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి నెలకొంది అంతేకాకుండా బోనకల్ మండలంలో పలు గ్రామాల్లో మైక్రో ఫైనాన్స్ వాళ్ళు అమాయకమైన మహిళలను డబ్బులు కట్టకపోతే ఇల్లులు జప్తూ చేస్తామంటూ ఇంట్లో ఉన్న వస్తువులు బయటకేసి ఈడ్చుకొని బయటికి నెట్టేసిన పరిస్థితులు లేకపోలేదు ఇలాంటి మైక్రో ఫైనాన్స్ ఫైవ్ స్టార్ ఫైనాన్స్ కంపెనీలపై ప్రభుత్వం ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవ చూపి ఇలాంటి ఫైనాన్స్ కంపెనీలను మూసివేయాలని అమాయకమైన మహిళ ల ప్రాణాలు కాపాడాలని వారికి భద్రత కల్పించి వారు కుటుంబాలను ఆదుకోవాలని పలు సంఘాలు పలువురు కోరుతున్నారు

# ప్రభుత్వ భూములు ఆక్రమించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## - సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్20 :**

మణుగూరు మండలంలో ప్రభుత్వ భూములను స్వాధీనపరుచుకొని బోర్డులు పెట్టిన భూములకు రక్షణ లేకుండా పోయిందని, ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు తహశీల్దార్ స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూములకు రక్షణలేకుండా పోయిందని, ఇటీవల కొండాయిగూడెం ప్రాంతంలో 20ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని చుట్టూ పెన్సిగ్ ఏర్పాటుచేసినప్పటికీ ఆభూమిని కొందరు ఆక్రమించుకోవడం జరిగిందని ఆరోపించారు. ప్రభుత్వ భూములను ప్రజా అవసరాలకు వినియోగించాలని, ఇంటి స్థలంలేని ఆదివాసీలకు స్థలాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడవలసిన బాధ్యత స్థానిక తహశీల్దార్‌పై ఉందని, లేని పక్షంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏపీవో, జిల్లా కలెక్టర్లను కలిసి ప్రభుత్వ భూమి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతామన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌లు ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయన్నారు. ఈ రెండు పార్టీల విధానాలపై సీపీఎం కార్యకర్తలు ప్రజలను చైతన్యపరచాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, మండల కార్యదర్శివర్గ సభ్యులు దామల్ల లెనిన్‌బాబు, పిట్టల నాగమణి, నర్సింహారావు, నాగేశ్వరరావు, సంజీవరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు

## - ఈ నెల 22, 25తేదీల్లో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు

## - పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు




**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్20 :**

సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే దానికి వత్తాసుపలుకుతూ బొగ్గుగనుల వేలానికి కాంగ్రెస్‌ప్రభుత్వం అండగా నిలుస్తుందని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు సింగరేణి పరిరక్షణ కోసం టీబీజీకేఎస్ తలపెట్టిన అన్ని గనుల్లో వినతిపత్రాల సమర్పన, జీఎం కార్యాలయాల ముట్టడి ఆందోళన కార్యక్రమాల ప్రచారపోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కుటిల ప్రయత్నాలకు రాష్ట్రప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు సింగరేణి కార్మికులు సిద్ధంగా ఉండాలన్నారు. సింగరేణి సంస్థను కాపాడుకోవాలంటే కార్మికవర్గం ఏకతాటిపై నిలబడి పోరాడాలన్నారు. సింగరేణి బొగ్గుగనుల వేలం, ప్రైవేటీకరణను నిరశిస్తూ టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 22న అన్ని గనులు, డిపార్టుమెంట్లలో వినతిపత్రాల సమర్పన, ఈ నెల 25న జీఎం కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు, మండల బీఆర్ఎస్‌పార్టీ కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, అక్కి నర్సింహారావు, ఆవుల నర్సింహారావు, నూకారపు రమేష్, తాళ్లపల్లి రాహుల్, బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, మస్తాన్, సేవా, ముఖేష్, నరేష్, నాగరాజు, కుమారస్వామి, శ్రీనివాస్, ప్రసాద్, నాగరాజు, రామకృష్ణ, సంధ్య, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు భూభారతి అవగాహన సదస్సును జయప్రదం చేయాలి

## -మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్20 :**

ఈ నెల 21న ఉదయం 9:30గంటలకు మణుగూరు మండల కేంద్రంలోని కిన్నెరా కళ్యాణమండపం నందు రాష్ట్రప్రభుత్వం అత్యంతప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం-2025పై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సులో పెద్దఎత్తున రైతులు పాల్గొని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఈ అవగాహన సదస్సుకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఆర్డీవో, తహశీల్దార్‌లు హాజరవుతారన్నారు. ఈ సదస్సులో రైతులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నేడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

## - మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్20 :**

నేడు ఉదయం 9:30గంటలకు మణుగూరు కిన్నెర కళ్యాణ మండపంలో భూభారతిచట్టం-2025పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు, ఈ అవగాహన సదస్సుకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరవుతారని తహశీల్దార్ వి.రాఘవరెడ్డి ఆదివారం తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు మండలంలోని రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# భూభారతి చట్టంపై అవగాహన

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 20:**

అశ్వాపురం మండలంలోని రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025 గురించి అశ్వాపురం మండల కేంద్రంలోని తుళ్ళూరి ఫంక్షన్ హాల్ నందు 21వ తేదీ సోమవారం రోజున మధ్యాహ్నం 12:00 గంటలకు భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుంది అని ఈ అవగాహన సదస్సులో భూభారతి చట్టం 2025 యొక్క ముఖ్య ఉద్దేశం మరియు ఆ చట్టం యొక్క విధివిధానాలను వివరించడం జరుగుతుందని ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరవుతారని కావున అశ్వాపురం మండలంలోని ప్రజలు మరియు రైతులు, అధికారులు ప్రజా ప్రతినిధులు ఈ అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై ఈ అవగాహన సదస్సును విజయవంతం చేయగలరని అశ్వాపురం తహశీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్20 :**



మణుగూరు మండల టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఆపార్టీ అధినేత నారాచంద్ర బాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పినపాక నియోజకవర్గ నాయకులు వట్టం నారాయణదొర కేక్ కట్‌చేసి పార్టీ శ్రేణులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బచ్చల భారతి, మల్లీడి లోకేష్, యార్లగడ్డ రాజా, ముసునూరి చందర్‌రావు, ఉప్పలపాటి రాంబాబు, కేశవులు, హరి, పూర్ణ, ఆంజనేయులు, భద్రయ్య, ప్రసాద్, సత్యనారాయణ, నాగేశ్వరరావు, గురువారెడ్డి, బచ్చల సుమేష్, రాము, సాయిభరత్, మల్లయ్య, కమురున్నీసాబేగం, శాంత తదితరులు పాల్గొన్నారు.




# అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 20:**

అశ్వాపురం మండలం తుమ్మలచెరువు పంచాయితీ లోని కోరం వారి వీధిలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పాయం లక్ష్మి, కోరం పొట్టమ్మ, కోరం కుమారి ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.బెస్మెంట్ వరకు పూర్తి చేసిన లబ్దిదార్లకు వెంటనే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక సొసైటీ చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒరుగంటి రమేష్ బాబు, కోమిటిరెడ్డి వెంకటరెడ్డి,బచ్చు వెంకటరమణ, ఆవుల రవి,వంకా సత్యనారాయణ, శామకూరి వెంకన్న, యువజన నాయకులు గొల్లపల్లి నరేష్, శశికాంత్, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**పినపాక ప్రభాత వార్త, ఏప్రిల్ 20 :**

ఉమ్మడి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు మండలంలో ఆ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఆ మండల పార్టీ అధ్యక్షులు తోట వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పరిపాలనా అమలు పరచిన పథకాల గురించి, అభివృద్ధిలో వాంగ ముందు చూపు తీసుకున్న నిర్ణయాల గురించి కొనియాడారు. విజనరీ పాలనదక్షత కలిగిన నాయకుడిగా ఆయన ఇరు రాష్ట్రాల అభివృద్ధి కోసం చేసిన సేవలు,హైదరాబాద్ నగర అభివృద్ధి ఆయన కృషే అన్నారు. తెలంగాణలోనూ సీఎం చంద్రబాబు నాయుడు సేవలు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు కోడిరెక్కల సత్యం,కొడిరెక్కల సమ్మయ్య,రెబ్బల వీరమోహన్ రావు,షేక్ నభి సాహెబ్,షేక్ పెంటు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్‌డిఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళ రైతులకు అవగాహన సదస్సు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం హరిత హోటల్ నందు వ్యవసాయక మరియు సాంఘీక అభివృద్ధి సంస్థ (ఏ.ఎస్.డి.ఎస్), స్వచ్ఛంద సంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో వ్యవసాయ సమస్యల సందర్భంలో గ్రామీణ మహిళలపై హింసను అర్థం చేసుకోవడం కోసం అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమము నకు ఏ.ఎస్.డి.ఎస్. సంస్థ డైరెక్టర్, మాజీ బాలల హక్కుల కమీషన్ సభ్యులు వి.గాందిబాబు సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంనకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాముల నుండి 120 మంది మహిళా రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా భద్రాచలం శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీలు చదువు కోవాలని చదువు మాత్రమే సమస్యలపై అవగాహన మరియు సమస్యలు పరిష్కార విధానం తెలుస్తుందని, మహిళలు వ్యవసాయ సంక్షోభం నందు ఎదురకొంటున్న సమస్యలు వాటి స్వభావం గురించి తెలియజేయడం జరిగింది. మహిళా రైతులు వారు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యముగా భూ సమస్యలు, అటవీ సమస్యలు, నిర్వాసిత సమస్యలు ఈ సదస్సులో తెలియజేయడం జరిగినది. సీతామహాలక్ష్మీ భూ సమస్యలు, వారసత్వ హక్కులు, అటవీ హక్కులు, లింగ వివక్షత, లైంగిక వేధింపులు గురించి వివరించారు. తదుపరి న్యాయవాదులు నాగరాజు, కే. అంబేద్కర్ , చైల్డ్ వెల్ఫేర్ సభ్యులు, మరియు వివిధ స్వచ్ఛంద సంస్థలు డైక్టర్లు రుక్మిణి రావు , ఆశలత , ఎన్. ఇందిర గారు, సీతమహాలక్ష్మి , జమున గ, వ్యవసాయ సమస్యలు సందర్భంలో గ్రామీణ మహిళలపై నిర్మాణాత్మక హింస, ఈ సంఘటన వ్యవసాయ వర్గాలలో గ్రామీణ మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్ళపై భరోసా, లింగ వివక్షత, ఆర్థిక ఇబ్బందులు మరియు సామాజిక అసమానతల విషయాలపై చర్చించుట జరిగినది. అంతేకాకుండా ఈ సదస్సులో గ్రామీణ మహిళలపై వ్యవసాయ సంక్షోభాల ప్రభావం గురించి, స్ట్రక్చర్ వ్యవసాయ వర్గాలలో మహిళలచే నిర్మాణ హింసఆర్థిక, సామాజిక మరియు రాజకీయ రూపాలు గురించి, విధాన అంతరాలు మరియు సాధికారత మరియు న్యాయం కోసం సంభావ్య పరిష్కారాలు గురించి ఈ సదస్సులో చర్చించారు.

# చిన్నారి ప్రాణం.. మంత్రులకు భారం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మంత్రుల పర్యటన రోజే పసికందు ఊరిపి గాలిలో కలిసింది.. ఓటు హక్కు ఉంటేనే పట్టించుకుంటాం అన్నట్టు మంత్రుల తీరు బయటపడింది.. ఓటు హక్కు ఉంటేనే న్యాయం.. లేకుంటే అన్యాయం అన్నట్టు కాంగ్రెస్ తీరు అయింది.. భూ భారతి పర్యటనలో మంత్రుల కళ్ళు నెత్తికెక్కింది.. ఆగిన చిన్నారి గుండెను చూసి చలించలేకపోయారు కాంగ్రెస్ మంత్రులు.. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఊరి సమీపంలో కొన్ని వరుస ఘటనలు జరిగాయి. చిన్నారి మృతి చెందితే పట్టించుకోని నాధుడే లేకపోయే.. కానీ చిన్న చిన్న పంచాయితీలు చేయడానికి మాత్రం రెడీ అయ్యారు కొందరు చైర్మన్ లు..

**పిల్లలపై ఎందుకు ఈ వివక్ష..**

ఈ రోజుల్లో ఓటు హక్కు ఉన్నవారికి మాత్రమే ఓటుకు నోటు ఇచ్చి గెలిచి అంతంత మాత్రంగా జనాలకు ప్రభుత్వ సదుపాయాలు కల్పించి తిరిగి ప్రజల సొమ్ము దొచుకుంటున్నారు. ఓటు హక్కు ఉన్నవారికి మాత్రమే ప్రభుతం నుంచి వచ్చే పథకాలు అనుభవిస్తున్నారు. ఓటు హక్కు లేని విద్యార్థులకు, పసిపిల్లలకు మాత్రం ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు ఇచ్చిన కూడా వారి చెంతకు చేరలేక మధ్యలో బ్రోకర్ పాలు అవుతూనే ఉన్నాయి. ఓటు హక్కుంటేనే విలువలు ఉన్నాయి అనుకుంటే ఈ రోజుల్లో ఆ విలువ పిల్లలకు మాత్రం దక్కదు. ప్రతి ఒక్క ఇంట్లో ఓటు హక్కు లేని పిల్లలే ఉంటారు..

**చిన్నారి ప్రాణం.. మంత్రులకు భారం**

వెంకటాపూర్ మండల కేంద్రంలో భూ భారతి పైలట్ ప్రాజెక్ట ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధులుగా మంత్రులు పొంగులేటి, సురేఖ, సీతక్క వచ్చే క్రమంలో ములుగు పర్యటన రోజే పసికందు ఊరిపి గాలిలో కలిసింది.. ఓటు హక్కు ఉంటేనే పట్టించుకుంటాం అన్నట్టు మంత్రుల తీరు బయటపడింది.. ఓటు హక్కు ఉంటేనే న్యాయం.. లేకుంటే అన్యాయం అన్నట్టు కాంగ్రెస్ తీరు అందరికి అర్థమైంది. భూ భారతి పర్యటనలో మంత్రుల కళ్ళు నెత్తికెక్కింది.. చిన్నారి శవం చూసి కూడా చూడనట్టు భూ భారతి ముఖ్యమన్నట్టు ముందుకు సాగారు. చిన్నారి మృతదేహాన్ని చేతులతో ఎత్తి చివరి చూపును మంత్రుల పర్యటనలో చూపిస్తుంటే ప్రతి ఒక్కరి గుండె చలించిపోయింది. కానీ మంత్రులు మాత్రం భారంగా మారింది.. ఈ భారాన్ని మోయకుండా, చూడకుండా, పట్టించుకోకుండా వెళ్లిపోయారు. ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్ సొంత ఊరు అయిన బండారుపల్లిలో చిన్నారి మృతిచెందితే పట్టించుకోని పరిస్థితి నెలకొంది. గతంలో హాస్టల్ లో విద్యార్థులు పాము కాటుకు గురైన కూడా మంత్రులు పట్టించుకునే నాధుడే కరువయ్యారు. కానీ చిన్న చిన్న పంచాయితీలు చేయడానికి మాత్రం రెడీ అయ్యారు.

**కమిటీ దర్యాప్తు సాగుతూనే ఉంటుంది**

జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు శుక్రవారం ములుగు సర్కార్ ఆసుపత్రిలో పసికందు మరణం పై జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి ఆధ్వర్యంలో నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించారు. ఆసుపత్రిని సందర్శించి గర్భిణీ స్త్రీ జిల్లా ఆసుపత్రిలో అడ్మిట్ అయినప్పటి నుండి డెలివరీ అయ్యేంతవరకు వివరాలు ఉన్న రిపోర్టును పరిశీలించారు. పూర్తి నివేదిక ను జిల్లా కలెక్టర్ కు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఇదిలా ఉంటే.. చిన్నారి మృతిపై మంత్రి కమిటీని వేసి దర్యాప్తు చేయిస్తున్నారు. ఇదంతా ఉత్త కమిటీ అని, సమయాన్ని వృధా చేయడం



తప్ప ఎలాంటి దర్యాప్తు లేదని కొందరు అభిప్రాయపడ్డారు. ఈ కేసును పక్కదారి పట్టించడానికే కాలక్షేపం చేస్తున్నారని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కమిటీలు ఎన్నో చూశామని, చేతులెత్తేయడానికే ఇలాంటి కమిటీలు ఉన్నాయాని, ఇలాంటి కమిటీలు కాలక్షేపానికి మాత్రమే పనికొస్తుందని, ఈ రోజు వరకు కమిటీ ఎలాంటి దర్యాప్తు ముందుకు సాగించలేదని, ఎలాంటి సాక్షాలు తెలుపలేదని, నిరక్ష ్యం వహించిన వారిని గుర్తించలేదని, ఎలాంటి చర్యలు తీసుకోలేదని, మృతదేహం పట్ల ఎలాంటి సమాచారాన్ని ఇవ్వలేదని, దీని వెనుక ఎవరున్నారనేది ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేశారు.

**కులాలపై ఉన్న మక్కువ పసికందుపై లేకపోయే..**

ఓ మల్లి టీమ్ అయిన ఓ కీలక వ్యక్తి కొంతకాలం మల్లి అదేశాలమేరకు తన అడుగుజాడల్లో నడిచాడు. అవసరానికి పార్టీ మారే మల్లి చివరికి కాంగ్రెస్ లో చేరి హస్తానికి వ్యతిరేకం కాగా.. సదరు వ్యక్తి కూడా కాంగ్రెస్ కు వ్యతిరేకంగా మారాడు. ఇప్పుడు కేవలం బిసి కులగణన పైనే దృష్టి పెట్టి ఓట్ల కోసం తిప్పలు పడుతూ.. ఓట్లప్పుడు కాంగ్రెస్ పాలన మంచిది అంటూ ప్రచారం చేసి తీరా సమయానికి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల నిరక్ష ్యం వల్ల పసికందు మృతిచెందితే.. మంత్రుల పర్యటనలో కుటుంబసభ్యులు చిన్నారి మృతదేహాన్ని బాహుబలిలో ఓ సన్నివేశంలో ఉన్నట్టు చిన్నారిని మంత్రులకు చూపించిన కూడా మంత్రుల హృదయాలు చలించలేకపోయాయి.. కానీ ఆ మల్లి అనుచరుడు ఆ పసికందు మృతదేహం వెనుక ఉండి ఫోటోలు తీసాడు తప్పా ఏమి చేయలేకపోయాడు.. చిన్నారి మృతి పట్ల ప్రశ్నించేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు. చివరికి చిన్నారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తప్ప ఎవరూ అండగా లేకపోయారు.. కాంగ్రెస్ రావాలి మార్పు కావాలి.. అంటే ఇదేనేమో అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**ముందస్తు అరెస్టు చేయించే మంత్రులు ముందస్తు పరామర్శ తెలీదా..?**

బీజేపీ ప్రధాన కార్యదర్శి వీరేందర్భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి మంత్రులు పొంగులేటి, సురేఖ, సీతక్క లు వెంకటాపూర్ మండలానికి ములుగు నుంచి ర్యాలీగా వస్తున్న క్రమంలో ములుగు ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్షానికి మృతిచెందిన చిన్నారిని చూసే సమయం, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించే సమయం కూడా లేకుండా పోయింది ఈ మంత్రులకు..సభకు ముందు ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టు చేయించడం తెలిసిన మంత్రులకు ముందస్తు పరామర్శించడం తెలియదా.. ఓటు హక్కు లేని చిన్నారి కంటే సభ ముఖ్యమైందా ఈ మంత్రులకు..? ఇది ప్రజల పాలన, ప్రజాపాలన, పేదల పాలన, కన్నీళ్లు తుడిచే ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం తప్ప మీకు ఏది చాతనైందని.. కనీసం పరామర్శించే సమయం కూడా లేని మీకు ఎన్నికలప్పుడు ఓట్లు అడుక్కోవడానికి సమయం ఎలా వస్తుంది.. ఎన్నికల ముందే ఓట్ల కోసం అన్ని చేస్తామంటారు.. మంత్రులు అయ్యాక ఏమి చేయలేరని రాష్ట్రం అంతటా తెలిసింది. మృతిచెందిన పసికందును కూడా చూడలేని ఈ మంత్రులు రేపు మళ్ళీ ఎన్నికలకు ఏ మొహం పెట్టుకొని వచ్చి




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

ఇల్లందు టౌన్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టిడిపి నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. 28 ఏళ్లకే మంత్రిగా, 9 సంవత్సరాల 9 నెలలు ముఖ్యమంత్రిగా, 13 సంవత్సరాలు ప్రతిపక్షనేతగా రాష్ట్రంలోనూ సేవలందించిన చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఉమ్మడి రాష్ట్రాన్ని ఎంతో ముందుకు తీసుకెళ్లారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో 60 శాతం ఆదాయం వస్తున్న హైదరాబాద్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది చంద్రబాబునాయుడు అన్నారు. ఆనాడు హైదరాబాదును ప్రపంచ పటంలో నిలిపిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని, ఎన్నో అంతర్జాతీయ కంపెనీల హైదరాబాదులో తీసుకురావడంలో చంద్రబాబు నాయుడు పాత్ర కీలకమని స్పష్టం చేశారు. ఎంతో ఓర్పు, నేర్పుతో నేటి రాజకీయ నాయకులకు ఆయన ఆదర్శమని, అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న ఎంతో క్రమశిక్షణతో ఉంటారన్నారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో సైతం టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కారు నర్శన్న, శ్యామ్ తీవారి, అయ్యోరి, ముల్కలపల్లి నాగేశ్వరరావు, పుచ్చకాయల సత్యనారాయణ, చిలిమల బాబు, కంది రవి, భాస్కరావు, దేశవత్ శ్రీహరి, దాసరి గోపాలకృష్ణ, గోగ్గేల రాజేష్, మాటేలా రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**-ఎమ్మెల్యే పాయం**

బూర్గంపహాడ్, ఏప్రిల్ 21, ప్రభాత వార్త :

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని పాయం వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసిన వెంటనే నగదు తోపాటు బోనస్ అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు .తక్షణమే అధికారులను చరవాణి ద్వారా సంప్రదించండి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. మనది రైతు ప్రభుత్వమని ఆరుగాలం పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని బోనస్ కూడా అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటిసి బట్ట విజయ్ గాంధీ, పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీపీ కైపు రోసిరెడ్డి, యువజన నాయకుడు సతీష్ , భజన ప్రసాద్ కైపు శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ మందా నాగరాజు గుండె వెంకన్న, చిప్ప రాజు ,దాసరి సాంబ, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎపి సిఎం చంద్రబాబు బర్త్ డే

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):**



మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి శ్రేణులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కట్రం స్వామిదొర, నార్లపాటి శ్రీనివాసరావు, నాని, మాదాల ప్రసాద్, బొడ్డపాటి ఉదయ్‌కుమార్, గోపి, రామకృష్ణ, ప్రసాద్, రాకేష్, గున్నం కిషోర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పారబట్టాకే మిల్లులకు తరలించండి

### - తరుగు తీస్తే మిల్లర్ల తాటా తీస్తా

### - జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి హెచ్చరిక

**తల్లాడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు దగ్గరుండి తూర్పారబట్టించాకే మిల్లులకు తరలించాలని జాయింట్ కలెక్టర్ బి. శ్రీనివాసరెడ్డి కోరారు. ఆదివారం గంగదేవిపాడు సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తూర్పారబట్టడం కోసం గంటకు 120 టిక్కీలు సాంకేతిక టెక్నాలజీ ద్వారా తాలు ఒక వైపు, ఒడ్లు ఒక వైపు వస్తాయని, రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకుని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన అనంతరం సంబంధిత అధికారులు మిల్లులకు తరలించే ప్రక్రియ చేపడతారని, ఆ మిల్లు యజమానులు బస్తాలకు తరుగు తీస్తే తమకు సమాచారం ఇవ్వాలని, తద్వారా వారి తాటా తీస్తానని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌ఓ చంద్రకుమార్, సివిల్ సప్లై ఆర్‌ఐ కిరణ్‌కుమార్, సొసైటీ సిఈఓ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు గ్రామస్తుల కృతజ్ఞతలు

**కారేపల్లి,ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):**



ఇల్లెందు నుండి వయా కారేపల్లి, కమలాపురం మీదుగా ఖమ్మం వరకు ఆర్టీసీ బస్ సర్వీస్ను ప్రారంభించిన ఎమ్మెల్యేకి కమలాపురం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.మండలంలోని అనేక గ్రామాలను కలుపుతూ ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ దేవస్థానం నుండి శనివారం బస్సును ప్రారంభించడం అభినందనీయం అన్నారు.ఇచ్చిన మాట తప్పకుండా అనతి కాలంలోనే బస్సు సర్వీస్ ప్రారంభించడం హర్షణీయమని అన్నారు.ఎమ్మెల్యే రాందాస్ తోనే సింగరేణి మండల అభివృద్ధి సాధ్యమని,అందులో భాగంగానే ప్రజల కోరికలను ఒక్కొక్కటిగా తీరుస్తూ.. మండలానికి ఆపద్భాంధవుడిలా నిలిచారని గ్రామస్తులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గమిడి నరసింహారావు,ఆవుల వెంకటేశ్వర్లు,రేపాల సతీష్, వద్దే సంపత్ కుమార్,చాగంటి లక్ష్మీనారాయణ, గ్రామ పెద్దలు వద్దే అనంతరామయ్య,వద్దే కోటేశ్వరరావు,నాగండ్ల వెంకటేశ్వరరావు,బాబు తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో వికెడివి విద్యార్థుల ప్రతిభ





**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**

తాజాగా విడుదల కాబడిన జెఈఈ మెయిన్స్ ఫలితాలలో స్థానిక వికెడివిఎస్ రాజు కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారు. ఎన్ఐటి ప్రవేశానికై జాతీయ స్థాయిలో రెండు విడతలుగా పరీక్షలు నిర్వహించిన శనివారం విడుదల కాబడిన ఫలితాల్లో కోటగిరి ప్రదీప్ కుమారుడు షణ్ముఖ సాయి 330వ ర్యాంక్, కొచ్చర్ల వెంకటేశ్వరరావు కుమారుడు భగత్ 5191వ ర్యాంక్ సాధించారు. దీంతో దేశంలో అత్యుత్తమ స్థాయిలో విద్యను అందించే ఎన్ఐటిలో ప్రవేశాలకు అర్హత సాధించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు కళాశాల యాజమాన్యం అభినందించింది.

## దమ్మపేటలో ఎపి ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుక

**దమ్మపేట, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):**



మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేట దొడ్డ సుబ్బారావు షాప్ వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. నారా చంద్రబాబు నాయుడికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగురైతు అధ్యక్షులు గడ్డిపాటి సత్యం, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి వలీపాషా, హమాలీ సంఘ అధ్యక్షులు భోగి సత్యం, బంధం శ్రీనివాసరావు, మధుసూధన్‌రావు, నాగరాజు పామర్తి సర్వేశ్వరరావు, రాయల వెంకటేశ్వరరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాలను సందర్శించిన ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):**



మండల కేంద్రం అశ్వారావుపేటలో గల ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యశాలకు వచ్చు రోగుల సౌకర్యార్థం వారికి స్వచ్ఛమైన మంచినీరు అందాలనే ఆలోచనతో ఆయనే స్వయంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైయర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రాధ రుక్మిణి, ఇతర సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**దమ్మపేట రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను మండల పరిధిలోని నాయుడుపేట ఎన్టీఆర్ సర్కిల్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకుడు స్టాలిన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో దమ్మపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం.డి.వలి పాషా, అడపా రాంబాబు, ఎర్ర వసంతం, తుమ్మల శేషుబాబు, సాయిల్ రామారావు, నరుకుల్ల శ్రీను, దొడ్డ మాధవరావు ,చంద్రబాబు నాయుడు అభిమానులు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చెరువుబాటలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):**

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదివారం మండలంలో చేపట్టిన ఇందిరమ్మచెరువు బాట కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో మండలంలోని నాగుపల్లిలో నల్లచెరువు ఫీడర్‌లో మరమ్మత్తులకు కొబ్బరికాయకొట్టి పనుల శంకుస్థాపన చేసి కుంటల పునరుద్ధరణ, పంట కాలువల అభివృద్ధి వంటి పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మండలంలోని నాగుపల్లి, నాయుడుపేట, గున్నేపల్లి, ముష్టిబండ, దమ్మపేట, లింగాలపల్లి గ్రామాల్లో చెరువుల పంట కాలువలు, చెక్‌డ్యామ్‌లు, మరమ్మత్తులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా రైతులకు నీటి లభ్యత పెరిగి సాగు విస్తీర్ణం పెరగడం, చెరువులు తిరిగి ప్రాణం పొంది గ్రామీణ నీటి వనరులు, భూగర్భజలాలు బలోపేతం అవుతాయని, పంట కాలువల ఆధునీకరణ ద్వారా సాగు వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారనుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ సురేష్ కుమార్, డిఎఇ ఎల్ కృష్ణ, ఎఈఈలు కె కృష్ణ, గోపాలరావు, రావు గంగాధర్, కోటగిరి సత్యంబాబు, కంఫటి వేణు, చిన్నశెట్టి యుగంధర్, అత్తులూరి వెంకట రామారావు, ముల్లపూడి వెంకటేశ్వరరావు, మడకం రాజేష్, పగడాల రాంబాబు, చిట్టిబాబు, దొడ్డ భాస్కరరావు, సోయం రామారావు, రొయ్యల కుమార్, విశ్వనాథ్, శంకర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 118 నెలలుగా వైద్యశిబిరం నిర్వహిస్తున్న సిపిఎం

**- వేసవి కాలంలో బిపి, షుగర్ పేషెంట్లు జాగ్రత్తగా ఉండాలి**

**- వైద్య బృందం చీకటి భారవి, పిల్లలమర్రి సుబ్బారావు**

వైరా,ఏప్రిల్20,ప్రభాతవార్త:

సిపిఎం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే బోడేపూడి కళానిలయం వైద్యశిబిరాన్ని ఆదివారం 118వ నెల విజయవంతంగా నిర్వహించారు. వైరా పట్టణ సిపిఎం పార్టీ బోడేపూడి వైద్యశిబిరం ద్వారా గత 118 నెలలుగా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను రూ.100లకు అందిస్తున్నారు. ఆదివారం బోడేపూడి వైద్యశిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించారు. 118 నెలలుగా బోడేపూడి వైద్యశిబిరం డాక్టర్ల బృందం ప్రతి నెలా క్రమం తప్పకుండా హాజరుకావడం, ఉదయం 6గంటల నుండే వాలంటీర్లు నిబద్ధతతో పనిచేయడం వలన బోడేపూడి వైద్యశిబిరం విజయవంతంగా ముందుకు సాగుతూ వేలాది మంది ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మింవచ్చునని అన్నారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని సూచించారు. ఎండల



తీవ్రత పెరుగుతుందని, బిపి, షుగర్, గుండె, ఇతర అనారోగ్య లక్షణాలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు బయట ఎక్కువగా తిరగవద్దని, రోజువారీగా తగినన్ని చల్లని మంచినీరు ఎక్కువగా తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్యశిబిరం బాద్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, హరి వెంకటేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ, కంభంపాటి సత్యనారాయణ, పాసంగులపాటి చలపతిరావు, ఐలూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకుందాం...

**- వక్ఫ్ బోర్డ్ చట్టాన్ని వ్యతిరేకిద్దాం...**

**- తల్లాడలో ముస్లింల ర్యాలీలో అఖిలపక్షం నేతలు**

**- ముస్లింలకు అఖిలపక్ష నాయకుల సంపూర్ణ మద్దతు**

తల్లాడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త






దశాబ్దాల కాలంగా ముస్లిం సోదరుల సంక్షేమం కోసం ఉన్న వక్ఫ్ బోర్డ్ చట్టాలను కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలంగా మార్చుకుని ముస్లింల జీవితాలతో చెలగాటమాడుతుందని తక్షణమే ప్రభుత్వం ఆ చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం తల్లాడలో ముస్లిం సోదరులకు మద్దతుగా కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపిఎం నాయకులు సంపూర్ణ మద్ధతు ప్రకటించి, ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం సమీపం నుండి ర్యాలీ పోలీస్‌స్టేషన్ గుండా బస్టాండ్, లలితమ్మ హోటల్ గుండా సత్తుపల్లి ప్రధాన రోడ్డుకు చేరుకుంది. ఈ సందర్భంగా తల్లాడ ముస్లిం కమిటీ చైర్మన్ షేక్ మస్తాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మూడవ సారి బిజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకోవడం కోసం కుట్రలు చేస్తుందని, ఒక్కో రాష్ట్రంలో ఒక్కో మతం మైనార్టీగా ఉన్నంత మాత్రాన వారిపై దాడులకు పూనుకుంటూ అక్కసం వెళ్ళగక్కుతుందని, వక్ఫ్ బోర్డుకు సంబంధించి వేల కోట్ల ఆస్తులు ఉండగా వాటిని ఆక్రమించుకుని కొంత మంది కోటీశ్వరులకు కొమ్ముగాయడం కోసం ఉన్న చట్టాలను రద్దు చేసి, కొత్త చట్టాలను తీసుకువస్తుందని, ఈ విధానాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో భవిష్యత్తులో జరిగే పోరాటాలకు అన్ని పార్టీలు కలిసి ఉంటాయనేది కూడా ఈ సందర్భంగా హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, రెడ్డెం వీర మోహన్‌రెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, తుమ్మలపల్లి రమేష్, రాయల రాము, డి. వెంకటలాల్, ప్రముఖ వ్యాపారి షేక్ భాషా, షేక్ ఈసుబ్, జివిఆర్, నల్లమోతు మోహన్‌రావు, మీర్జా మైబు, సత్తెనపల్లి నరేష్, పులి కృష్ణయ్య, చల్లా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గొడ్ల ప్రభాకర్‌కు మాజీ ఎంపిపి దొడ్డా పరామర్శ

తల్లాడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గొడ్ల ప్రభాకర్‌ను ఆదివారం తల్లాడ మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారెళ్ళ దేవేందర్, పేరసాని నరసింహారావు, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, లక్ష్మణ్ తదితరులున్నారు.



# తల్లాడలో ఈస్టర్ వేడుకలు

తల్లాడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడలో పాస్టర్ పరంజ్యోతి అధ్యక్షతన ఆ సంఘ విశ్వాసుల సమక్షంలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు హాజరై క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరమోహన్‌రెడ్డి, దుగ్గిదేవర వెంకటలాల్, తుమ్మలపల్లి రమేష్, రాయల రాము, మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, జివిఆర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.






## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు దండులా కదులుదాం

**- మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల**

కారేపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త:



భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభకు సింగరేణి మండలం నాయకులు కార్యకర్తలు దండులా కదిలి వచ్చి విజయవంతం చేయాలని వైరా నియోజకవర్గ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరంగల్ లో ఈనెల 27వ తేదీన నిర్వహించ తలపెట్టిన పార్టీ 25వ ఆవిర్భావ వేడుకలు అంబురానంటరనున్నాయని ఈ వేడుకల్లో మండల ప్రజానీకం పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో ప్రజలను వంచిస్తూ చేతకాని పాలన చేస్తున్నారని ప్రజలు విస్తు పోయారని రజతోత్సవ సభలో కెసిఆర్ ప్రసంగాన్ని వినేందుకు ప్రజలు వేచి చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన తలోగ్గేది లేదని భవిష్యత్తు బారాసదే అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బాణోత్ కుమార్, నాయకులు బత్తుల శ్రీనివాస్, అడపా పుల్లారావు, అంగోత్ మత్రు, శంకర్, ఉద్యమకారుడు జూపల్లి రాము పాల్గొన్నారు.

# పశువులకు ఉచితంగా గాలికుంటు టీకాలు

**- రైతులు పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి**

**- రోగాల బారిన పడకుండా కాపాడాలి**

**- కామేపల్లి పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు**

*కామేపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలంలో ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆ ధ్వర్యంలో పశువులకు ఉచి తంగా గాలి కుంటు టీకాలు వేయడం జరుగుతుందని కామేపల్లి మండల పశు వైద్యా ధికారి డాక్టర్ జి.నాగులు తెలిపారు.మే16 వరకు మండల పరిధిలోని గ్రామాల్లో పశువులకు టీకాలు వేయడం జరుగుతుందన్నారు.రామకృష్ణాపురం గ్రామంలో పశువుల కు టీకాలు వేయడం జరిగింద న్నారు.రైతులు గ్రామాలకు పశువైద్య సిబ్బంది వచ్చినప్పు డు తప్పని సరిగా టీకాలు వేయించుకోవాలని కోరారు. లేని యెడల పశువులు రోగాలా భారీన పడే ప్రమాదం ఉందని అన్నారు.పాడి రైతులు,పశుపోశకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కా ర్యక్రమంలో పశువైద్య సిబ్బంది శిరీష, కార్తీక్, ధర్మ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లి డిస్పెన్సరీనీ ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలి..

**- బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్**



**సత్తుపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**

సత్తుపల్లి పట్టణంలో సింగరేణి జె.వి.ఆర్ డిస్పెన్సరీని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాలు మేరకు బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , ఐ.ఎన్.టి.యు.సి నాయకులు ఆదివారం సందర్శించారు. డిస్పెన్సరీ ఉద్యోగులతో పలు సమస్యలపై చర్చించి, డిస్పెన్సరీని అన్ని వసతులతో కూడిన ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలని తీగల క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ సత్తుపల్లిలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించి సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగులకు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని క్రాంతి కుమార్ తెలియజేశారు. 2014 లో సత్తుపల్లిలో సింగరేణి యాజమాన్యం డిస్పెన్సరిని ఏర్పాటు చేశారు. డిస్పెన్సరీలో అనేక సమస్యల వల్ల ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా డిస్పెన్సరీలో మరియు సంజీవని అంబులెన్స్ లో కార్డియాక్ మానిటర్ ఏర్పాటు చేయాలని , డిస్పెన్సరీ కి వచ్చే ఉద్యోగులకు వెయిటింగ్ రూమ్ , డిస్పెన్సరీ స్టాఫ్ బైక్ షెడ్ , మ్యాన్ పవర్ , స్టాఫ్ నర్స్ , స్కావెంజర్ లను ఏర్పాటు చేయాలని కోరారు.సత్తుపల్లిలో జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి మరియు సింగరేణి సంస్థ అనుబంధ ప్రైవేట్ ఓబీ కంపెనీలలో సుమారు 3500 మంది కార్మికులు వారి కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు.సింగరేణి సంస్థకే తలమానికంగా సత్తుపల్లి నుండి సుమారు 15 మిలియన్ టన్నులకు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న సందర్భంగా ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని క్రాంతి కుమార్ కోరారు.సంబంధిత సింగరేణి యాజమాన్యం , అధికారులు స్పందించి డిస్పెన్సరిని అన్ని వసతులతో ఆధునికరించి , ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , కోటేశ్వరరావు ( ఇంచార్జ్ ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి ) ఐ.ఎన్.టి.యు.సి కమిటీ నాయకులు పొట్టి కిరణ్ , రషీద్ , అశోక్ , సతీష్ , ప్రమీల ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు అని తెలియజేశారు.

# వేంసూరులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

**వేంసూర్,ఏప్రిల్ 20,ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను,ఆదివారం రోజు వేంసూర్ మండలంలోని వేంసూర్ గ్రామంలో గల వృద్ధుల శరణాలయంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు, బ్రెడ్డు, బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొంతు భాస్కరరావు, బిట్రా మధు, బొంతు విజయలక్ష్మి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కొద్ది రోజుల్లోనే మన పరిపాలన రాబోతుంది: ఎమ్మెల్సీ కవిత





**- ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికిన లింగాల ప్రజలు**

**కల్లూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**

కల్లూరు మండలం లింగాల గ్రామంలో ఆదివారం రాత్రి ఎమ్మెల్సీ కవితకు అభిమానులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. లింగాలలో దేవరపల్లి పట్టాభిరామ్ గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కవితకు మండల పరిధిలోని బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని కార్యకర్తలకు ధైర్యం తెలిపారు. నిరుత్సాహ పడవద్దని కొద్ది రోజుల్లోనే మన పరిపాలన రాబోతుందని పేర్కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంకట వీరయ్య, ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు, కల్లూరు మండలం బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, లింగాల మాజీ సర్పంచ్ అరుణ నాగ ప్రసాద్, దేవరపల్లి భాస్కరరావు, టిఆర్ఎస్ పార్టీ కల్లూరు మండలం మాజీ జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, టిఆర్ఎస్ పార్టీ వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచ్ లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# జాస్తిపల్లిలో వైభవంగా సత్యమ్మతల్లి జాతర మహోత్సవం ప్రత్యేక పూజలు

**- నిర్వహించిన వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు**

**- మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**కామేపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం జా స్తిపల్లిలో గ్రామ దేవత సత్య మ్మ తల్లి జాతర మహోత్సవం ను ఆదివారం వైభవంగా నిర్వ హించారు. అఖిల భారత వడ్డె ర సంక్షేమ సంఘం గ్రామ అధ్య క్షులు చల్లా నరసింహారావు ఆధ్వర్యంలో ఉమ్మడి ఉమ్మడి ఖమ్మం జిల్లా, మహబూబాబా ద్,వరంగల్ జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య, అఖిల భారత వడ్డేర సంక్షేమ సంఘం కామేపల్లి మండల అధ్యక్షులు రాయల వీరన్న,బత్తుల రాంబా బు ఆధ్వర్యంలో మహోత్సవ మును సాంప్రదాయబద్ధంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు.ఈ సందర్భంగా అ మ్మవారికి ప్రత్యేక పూజలు ని ర్వహించారు.మొక్కులు కూడా చెల్లించుకున్నారు.పండుగ వాతావరణంలో కోలహాలంగా నిర్వహించిన జాతర మహోత్స వంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుం ది.సత్తెమ్మ తల్లి నామస్మరణ తో ఆలయం మారి మోగిపో యింది.ఈ కార్యక్రమంలో నరేం దర్,తిరుప స్వామి, నరేందర్, చల్లా నరేంద్ర, బత్తుల రాజు, దేవేండ్ల వంశీకృష్ణ,చల్లా లక్ష్మ య్య తదితరులు పూజలు ని ర్వహించారు.అమ్మవారి కరుణ కటాక్షాలు గ్రామాల్లోని ప్రజలందరి మీద ఉంచాలని కోరుతూ మండల అధ్యక్షుడు రాయల వీరన్న అమ్మవారిని ఈ సందర్భంగా వేడుకోవడం జరిగింది.






# విజన్ ఉన్న నాయకుడు ఏపీ సీఎం చంద్రబాబు...

**- జన్మదిన వేడుకల్లో దేశం నేతలు...**



**సత్తుపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**

భవిష్యత్ తరాల దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేయటంలో విజన్ ఉన్న నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం నేతలు ఉన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవం సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్ టి రామారావు కాంస్య విగ్రహం వద్ద ఆదివారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలు మారుమూల ప్రజలకు సైతం అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని దేశం నాయకులు పోట్రో వెంకట రామారావు వినుకొండ రమేషు తిమ్మిడి రాంబాబు తదితరులు అన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు మల్లూరు మోహన రాచర్ల మోహన్ రావు చందు ఉండవల్లి శ్రీకాంత్ కొంగల చెన్నకేశవ మందపాటి అనిల్ కుమార్ రెడ్డి అక్కిరాజు భీమిరెడ్డి మురళి రెడ్డి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన సహచర మిత్రులు



**పెనుబల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**

మరణించిన మిత్రుని కుటుంబానికి సహచర మిత్రులు అండగా నిలిచి స్నేహ ధర్మం పాటించారు. చిన్న నాటి మిత్రుడు అకాల మరణంతో సహచర మిత్రులు దిగ్భ్రాంతి చెంది విచారం వ్యక్తం చేశారు. వియం. బంజరు జడ్పీఎస్ స్కూల్లో 1996 97 పదవ తరగతి చదువుకున్న పెనుబల్లి మండలం అగ్రహారం గ్రామానికి చెందిన గొల్లమందల వెంకటేశ్వరరావు కిడ్నీ సంబంధింత వ్యాధితో కన్నుమూశాడు. సహచర పోటీ మిత్రులు గొల్లమందల వెంకటేశ్వరరావు కుటుంబానికి కుమారుడు పవన్ కళ్యాణ్, కుమార్తె స్వాతి లకు అండగా ఉంటామని భరోసాని కల్పించారు. తమ వంతు సాయంగా మిత్రులు ఈశ్వర్, కోటా శ్రీనివాసరావు, షేక్ బాజీ, వెంకటాచారి, మందా వెంకటేష్, గొల్లమందల వెంకటేశ్వరరావు ఇతర గ్రూపు మిత్రుల ద్వారా సేకరించిన రూ. 36,700/ లు, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.

## ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడుగా 'జెర్రిపోతుల' నియామకం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**



ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడుగా నేలకొండపల్లికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ జెర్రిపోతుల సత్యనారాయణ రెండవసారి కూడా నియామకమైనారు. ఈ మేరకు జిల్లా ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారగాని వెంకట్‌గౌడ్, గౌరవాధ్యక్షుడు నాగరాజు దేవర వేములూరి, జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నం కనకారావు ఆదివారం నేలకొండపల్లి నందు జెర్రిపోతుల సత్యనారాయణకు నియామకపత్రంను అందచేసారు. 2025 నుంచి 2028 వరకు జెర్రిపోతుల సత్యనారాయణ ఈ పదివిలో కొనసాగుతారు. తనను జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమించినందుకు జిల్లా కమిటితో పాటు నేలకొండపల్లి మండల కమిటికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఫోటో, వీడియోగ్రాఫర్‌ల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని జెర్రిపోతుల సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటో, వీడియోగ్రాఫర్స్ ఖమ్మం పట్టణ అధ్యక్షుడు కమటం రఘు, నేలకొండపల్లి మండల కార్యదర్శి కొమ్మూరి నరేష్, నేలకొండపల్లి మండల కమిటి సభ్యులు పాల్గొన్నారు.




## ఉత్సవ విగ్రహాలతో భద్రాచలం శ్రీరాముడిని దర్శించుకున్న రామ భక్తులు

**కామేపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**




కామేపల్లి హరిజనవాడ కు చెందిన రామ భక్తులు ఉత్స వవిగ్రహాలతో భద్రాచలం సీతా రామచంద్ర స్వామిని ఆదివా రం దర్శించుకున్నారు. శ్రీ సీతా రామ కళ్యాణం ఉత్సవ కమిటీ నేతృత్వంలో కామేపల్లిలో ఇ టీవల సీతారాముల కళ్యాణం ను అంగరంగ వైభవంగా జరు పుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీరా మ భక్తులు కలిసి ప్రతిఏటా శ్రీరాముని దర్శించుకొనే అన వాయితీలో భాగంగా భగవం తుని దర్శించుకున్నారు. కామే పల్లి సుభిక్షంగా సుఖశాంతుల తో ఉండాలని భగవంతుని ఈ సందర్భంగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్నమాల చెన్నయ్య, కన్నమాల వెంకన్న, కామా వెంకటేశ్వర్లు, కన్నమాల వెంకటేశ్వర్లు, కన్నమాల ముత్త య్య, కన్నమాల రాంబాబు, మంద మధు, మంచాల రాము, గడిదేసి గణేష్, మేదర బబ్బి, రాజేష్, రామ్ చరణ్, సాతునూరి నాగయ్య, కన్న మాల పార్వతమ్మ, మంద సుగుణమ్మ, కన్నమాల బాయమ్మ, మేదరి నర్సమ్మ, కన్నమాల విజయ, సాతునూ రి రమ, సుజాత, నిఖిల్, , ప్రవీణ్, గౌతమ్, రామకృష్ణ, లకన్, మంచాల వీరభద్రం, ముప్పల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు భారీగా కదలిరండి

### - బిఆర్ఎస్ శ్రేణులకు మాజీ వైస్ ఎంపీపీ రావూరి పిలుపు

**కారేపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**



ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బి ఆర్ఎస్ 25వ ఆవిర్భావ బహిరంగ సభకు కారేపల్లి మండలం నుండి భారీగా కదలి రావాలని మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు బి ఆర్ ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కారేపల్లి మండలం పేరుపల్లి లో ఆదివారం ఆయన మాట్లాడుతూ లక్షలాదిమంది ప్రజలతో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సభను నిర్వహించ తలపెట్టారని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు దిశగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కృషి చేసే దిశగా ఆ బహిరంగ సభలో నాయకులు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. కావున మండలంలోని బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ హాజరై బి ఆర్ఎస్ 25వ ఆవిర్భావ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..


### - 20 సంవత్సరాల తర్వాత అపూర్వ కలయిక

**కూసుమంచి, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండల పరిధిలోని, పాలేరు గ్రామం క్రాంతి విద్యా మందిర్ పాఠశాలలో 20052006 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాలేరు గ్రామంలోని గ్రామపంచాయతీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. వెంకన్న, ఉపాధ్యాయులు డీవీ చారి, వెంకన్న, సైదులు, అంజి, వీరన్న నాయక్ లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులతో వారు చదువుకున్న రోజుల్లో సంఘటనలను గుర్తుచేసుకొని తమ జ్ఞాపకాలను నెమర వేసుకొని ఆనందించారు. 20 సంవత్సరాల తరువాత కలుసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా చైనా బార్డర్ లో ఐటీబీపీ జవాన్ గా విధులు నిర్వహిస్తు ఈ ఆత్మీయ సమ్మేళనానికి రాలేకపోయినా దేశ్ కుమార్ నాయక్ ను గుర్తు చేసుకుంటూ జై జవాన్.. జై కిసాన్ అంటూ నినాదాలు చేస్తూ మిత్రునికి సందేశాన్ని పంపించారు. కుటుంబ సభ్యులతో హాజరై ఆటపాటలతో సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన నాయకులు



**కూసుమంచి, ఏప్రిల్20 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ నాయకులు మాజీ వార్డు నెంబర్ గాడిచర్ల నాగేశ్వరరావువీరమ్మ కుమారుడు సురేష్ వివాహం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరై నవదంపతులను ఆశీర్వదించారు. చేగొమ్మ గ్రామానికి విచ్చేసిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి స్థానిక పార్టీ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం నవదంపతులయిన సురేష్‌శ్రీలత లను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుడిగాలి కిషన్ రావు, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, కాంగ్రెస్ నాయకులు మల్లిడి సత్యనారాయణ, మంకెన వాసు, పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాసరావు, అర్వపల్లి జనార్ధన్, చేగొమ్మ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బొల్లికొండ శ్రీనివాస్, అశోక్, మల్లీడి సత్యనారాయణ, గ్రామ నాయకులు, తదితరులు హాజరయ్యారు.

## 'ఆధార్‌కార్డు' లాగా 'భూదార్ సంఖ్య' కేటాయింపు

### -రైతులకు న్యాయం చేసేందుకే భూ భారతి చట్టం

### -అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి వెల్లడి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**



భూసమస్యల పరిష్కారానికి మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని, దీని ద్వారా భూసమస్యలకు చెక్ పెట్టవచ్చునని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రైతుల భూసమస్యలను పరిష్కరించి న్యాయం చేసేందుకే భూ భారతి చట్టం ఏర్పాటు చేసారని ఆయన చెప్పారు. ఆదివారం రాయగూడెం, బోదులబండ గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రాయగూడెం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందని, ముందుగా రాష్ట్రం లోని 4మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, వీటిలో జిల్లా లోని నేలకొండపల్లి మండలంను పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసారని ఆయన చెప్పారు. గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల పై ధరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. పెండింగ్‌లో ఉన్న సాధా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసీల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్‌గా మ్యూటేషన్ జరుగుతుందని ఆయన చెప్పారు. రాయగూడెం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూసమస్యలకు సంభందించి అధికారులు 64 ధరఖాస్తులను వివిధ భూసమస్యలకు సంభందించి స్వీకరించారు. స్వీకరించిన ధరఖాస్తులకు అధికారులు రసీదులు అందచేసారు. షెడ్యూల్ ప్రకారం బోదులబండ గ్రామంలో తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 103 ధరఖాస్తులు వివిధ భూసమస్యల పై గ్రామస్థుల నుండి స్వీకరించి, ధరఖాస్తుదారులకు రసీదులు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి పాలేరు నియోజకవర్గం నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి, నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, నాయబ్ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, ఆర్ఐలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంభందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాకు చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరు

**-ఆదర్శవంతమైన నియోజకవర్గంగా మధిరను అభివృద్ధి చేయడమే లక్ష్యం**
**-మధిర మండలంలో రూ.72.33 కోట్లతో అభివృద్ధి పనులు భూమి పూజలు**

మధిర, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు స్థిరీకరణ జరిగేలా చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర మండలంలో పర్యటించి రూ. 72.33 కోట్ల తో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. తొలుత సిరిపురం సిరిపురం గ్రామంలో 1240 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష ్యంతో రూ. 6.85 కోట్లతో చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు, సిరిపురం గ్రామంలో రూ. 5కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి, రూ.10.31 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మధిర ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటిఐ)భవన నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మహాదేవపురం గ్రామంలో సుమారు 952 ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ. 12.14 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన మహాదేవపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు.

రాయపట్నం గ్రామంలో 1079 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష ్యంతో చేపట్టిన రాయపట్నం ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మధిర మునిసిపాలిటీ పరిధిలోని అంబారుపేట నుండి ములుగుమాడు వయా నిదానపురం వరకు ఉన్న రహదారిని రూ.25 కోట్ల అంచనా వ్యయంతో రెండు వరసల రహదారిగా అభివృద్ధి చేయుటకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు ఉపముఖ్యమంత్రి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మధిర మండలం సిరిపురం గ్రామంలో 1240 ఎకరాలకు సాగునీరు అందించే దిశగా వైరా నదిపై 6 కోట్ల 85 లక్షలతో చెక్ డ్యాం నిర్మిస్తున్నామని, చెక్ డ్యామ్ నిర్మాణం వల్ల సుమారు 1.5 కిలోమీటర్ల మేర నీరు నిలువ ఉండి పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయని, ద్వారా సమీపంలో ఉన్న మూడు లిఫ్టు స్కీములు పూర్తిస్థాయిలో



వ్యవసాయ వృద్ధికి దోహద పడతాయని, వేసవి, చలి కాలంలో భూగర్భ జలాల కొరత తగ్గిపో తుందని అన్నారు. మహాదేవపురం వద్ద వైరా నదిపై నిర్మాణం చేసిన మహాదేవపురం ఎత్తిపో తల పథకాన్ని ప్రారంభించి రైతులకు అంకితం చేశారు. ఈ పథకం ద్వారా 16.40 క్యూసెక్కుల నీటిని వైరా నది నుంచి వచ్చి పోయడం వల్ల 952 ఎకరాల వ్యవసాయ భూములు సస్యశ్యా మలం కానున్నాయన్నారు . ఇది కేవలం నీటి సరఫరా మాత్రమే కాకుండా, రైతు జీవితాల్లో ఒక దీర్ఘకాలిక మార్పుని తీసుకు రానుందన్నారు.

ాఈ ప్రాజెక్టు వలన రైతు కష్టానికి ఫలితంగా పండిన పంటలు, వృద్ధి చెందిన ఆదాయం, మెరుగైన జీవన ప్రమాణాలు అభివృద్ధి చెందను న్నాయన్నారు.గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసి ఖర్చు చేసినప్పటికీ ఆయకట్టు సృష్టిం చడంలో వైఫల్యం చెందిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తక్కువ ఖర్చుతో కూడుకున్న ప్రాజెక్టు ల పనులు చేపట్టి అధిక ఆయకట్టు సాధించడమే లక్ష ్యంగా పని చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ పాలకుల ఆర్థిక విధ్వంసం తో అప్పుల తో ఉన్న ప్రభుత్వ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో కూడా రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నామని, రైతు రుణమాఫీ రైతుబంధు అమలు చేయడంతో పాటు సన్నబియ్యానికి 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు అభివృద్ధితోనే మెరుగుపడతాయని భావిస్తున్న ప్రజా ప్రభుత్వం వ్యవసాయం, విద్య, వైద్యానికి పెద్దపీట వేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నదని వివరించారు. మహిళలను సంపన్నులుగా చేసే దిశగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ పనులు



చేపట్టామన్నారు. ప్రభుత్వ విద్యరంగాన్ని బలోపే తం చేస్తూ కార్పొరేట్కు దీటుగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ట్టు తెలిపారు. రాష్ట్రంలోనే ఆదర్శవం తమైన నియోజకవర్గంగా మధిర ను అభివృద్ధి చేయడమే లక్ష ్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

### నిర్దిష్ట లక్ష ్యంతో పనులు పూర్తయ్యేలా చూడండి

కార్యక్రమాలు అనంతరం క్యాంపుకార్యాల యానికి చేరుకున్న డిప్యూటీ సీఎం ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. శంకుస్థాపన చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తికావడానికి క్యాలెండర్ ఫిక్స్ చేసుకొని వారం, 15 రోజులు, నెల రోజులు పనుల పురోగతి లక్ష ్యం నిర్దేశించుకుని దానిని చేరుకోవాలని సూచించారు. పర్యటనలో భాగంగా సిరిపురం , అంబారుపేట గ్రామాలలో ఉప ముఖ్యమంత్రిని మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికి దారి వెంట పూల వర్షం కురిపిస్తూ మహిళలు తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ పర్యటనలో ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ , ఇరిగేషన్ ఖమ్మం సిఇ ఓ.వి. రమేష్ బాబు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, ఇరిగేషన్ కల్లూరు సర్కిల్ ఎస్ఇ జి.వాసంతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఇరిగేషన్ మధిర డివిజన్ ఇఇ సి.హెచ్. రామకృష్ణ, మధిర డిఇఇ వి. నాగ బ్రహ్మయ్య, సిరిపురం ఏఇఇ బి.శివ సాగర్, ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, నాయకులు సూరం శెట్టి కిషోర్, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,దుంప వెంకటేశ్వర రెడ్డి, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి , వనమా పిచ్చయ్య, చీదిరాల వెంకటేశ్వర్లు, పాటిబండ్ల సత్యంబాబు, మల్లాది వాసు, మిర్యాల రమణ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.


# గుట్ట గుటకాయస్వాహా...

**-కోట్ల విలువైన మట్టి దోపిడీ**
**-సత్తుపల్లిలో పట్ట పగలే బరి తెగింపు**
**-నిజంగా ఇది పట్టా భూమి. కాదా**
**-క్రిమినల్ చర్యలు తప్పవన్న ఆర్డీవో**



సత్తుపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త

రోజురోజుకీ ప్రజలు అవసరాలు ఎలా పెరుగు తున్నాయో భూములు రేట్లు కూడా అదే తరహా లో డిమాండ్ పెరగటంతో గుట్టల మీద సైతం అక్రమార్కులు కన్నేసి జెసిబి ల సహాయంతో గుట్టని సైతం తవ్వేసి మింగేస్తున్నారు. గుట్టలు కొండలు పుట్టలు సైతం ప్రభుత్వ ఆధీనంలో ఉండే ఈ ప్రదేశాల్ని అక్రమార్కులు కన్నేసి కోట్లాది రూపాయలు విలువైన భూముల్ని కాజేసి స్వాధీనం చేసుకుంటున్నారని ప్రజల నుంచి తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. వివరాల్లోకెళ్తే సత్తుపల్లి మండలం గంగారం గ్రామ సమీపంలోని సర్వే నెంబరు 133 లో పూర్వం నుంచి ఉన్న గుట్టను ఒకరిద్దరూ మట్టి మాఫియా కన్నేసి జెసిబి ల సహాయంతో మట్టిని తోడి టాక్టర్లు, టిప్పర్లు సహాయంతో రేయం పగుళ్ల గ్రామంలో మట్టి తోలకాలు జరుగుతుంటే ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఈ గుట్టను మట్టి మాఫియా



ముఠాఇస్తానుసారంగా తోడేస్తుంటే అటు రెవెన్యూ గాని మైనింగ్ శాఖ అధికారులు కానీ దృష్టి సారించకపోవడంతో ఆ శాఖల తీరుపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. సామాన్యుడు ఓ ట్రాక్టర్ మట్టి తీసుకొస్తే అనుమతులు లేవని నిలుపుదల చేసి కేసులు నమోదు చేసే యంత్రాంగం ఈ గుట్టని పగలో రేత్రి అనే భేదం లేకుండా జెసిబి ల సహాయంతో తవ్వుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు అని గ్రామ ప్రజల సైతం అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బేతపల్లి రెవెన్యూ పరిధిలోని 133 సర్వే నెంబరు వివాదాస్పదంగా కొనసాగుతుంది దీంట్లో ఉన్న3500 ఎకరాల విస్తీర్ణం కంటే అదనంగా చాలామంది రైతులు భూపట్టాలు కలిగి ఉన్నారని దీనిపై ఇటీవల సర్వే చేయటం జరిగింది. ఇలాంటి వివాదాస్పదమైనటువంటి నంబర్లో ఈ గుట్టని మట్టి మాఫియా కన్నేసి లక్షలాది రూపాయలు ప్రభుత్వ ఆస్తి గండి కొట్టేసి వారి జేబులో వేసుకుంటున్నారని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి.క్రిమినల్ చర్యలు తీసుకుంటాం ఆర్డీవో... సత్తుపల్లి మండలం గంగారం గ్రామ శివారులో 133 సర్వే నెంబర్లు ఉన్న గుట్టని మట్టి మాఫియా ఆక్రమార్కులు తవ్వి సొమ్ము చేసుకుంటున్నారని కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్ దృష్టికి ఆదివారం ప్రభాతవార్త తీసుకెళ్లగా తాసిల్దార్ మరియు సర్వేయర్ని ప్రదేశం వద్దకు పరిశీలించమని పంపిస్తానని ప్రభుత్వ భూమిని తేలితే అట్టి వారిపై కేసు నమోదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డిఓ చెప్పారు.

### వైభవంగా శ్రీసూర్యదేవునికి సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు ఏప్రిల్ 20 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో ఆదివారం సందర్భంగా శ్రీసూర్యదేవునికి సహస్రనామ అర్చనలు, సూర్య నమస్కారములు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, విశేష అర్చనలు, పూజ లు వైభవంగా జరిగాయి.

# ప్రచండ ప్రతాపం చూపిస్తున్న భానుడు

### ఉక్కపోతతో జనం విలవిల

### నిర్మానుషంగా మారుతున్న రోడ్లు

ప్రభాత వార్త: తల్లాడ

రోజురోజుకు ఎండలు మండిపోతున్నాయి. మాడలు మలమల మాడుతున్నాయి. ఎండల ప్రచండంతో ప్రజలు ఉక్కపోతతో ఇబ్బందులు పడుతూ భానుడి ప్రభావంతో జనం విలవిలలాడుతున్నారు. రోడ్లన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి. ఎక్కడ చూసినా ప్రజలు శీతల పానీయాలు సేవిస్తున్నారు. ఏప్రిల్ నెలలోనే భానుడి భగభగలతో జనాలు విలవిల్లాడుతున్నారు. ఉదయం 8 గంటలకే ఉప్పెనల ఎండలు ఆరంభమై సాయంత్రం 6 గంటల వరకు తీవ్రంగా ఉంటున్నాయి. ఏప్రిల్ నెలలో ఎన్నడూ లేనంత ఉష్ణోగ్రతలు తారస్థాయికి చేరి గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటంతో జనం బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. తాజాగా అదివారం పరకాలలో 41.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. మరో రెండు మూడు రోజులు ఉష్ణోగ్రతలు ఇలాగే పెరుగుతూ ఉంటాయని వడగాలులు విస్తాయని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏప్రిల్ లోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా.. మేలో మరింత ఎండలు ముదిరే అవకాశం ఉంది.

రోడ్లమీద జనం లేక..

వేసవి ఉష్ణోగ్రతలు అత్యధికంగా ఉండడంతో మధ్యాహ్నం వేళలో రోడ్లన్నీ నిర్మానుషంగా మారిపోతున్నాయి. ఎండలకు తోడు వడగాలులు కూడా వీస్తుండడంతో జనం బయటకు రావాలంటేనే జంకుతున్నారు. దీంతో ఎక్కడ చూడాలన్న రోడ్లపై ఒక్కరూ కనిపించడం లేదు. ప్రధాన రహదారులు నిర్మానుషంగా కనిపిస్తున్నాయి. ఉదయం నుంచి 12:30 గంటల లోపు పనులు ముగించుకొని ఇళ్లకు చేరుకుంటున్నారు.

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి..

ఎండ వేడిమితో ప్రజలు ఉక్కిరిబికిరవుతున్నారు. బయటకు వెళ్లాలంటే బాబోయ్ ఎండ, ఇంట్లో ఉంటే ఉక్కపోతతో అవస్థలు పడుతున్నారు. వేసవి ఉష్ణోగ్రతం అత్యధిక స్థాయికి చేరుకోవడంతో ఫ్యాన్లు, కూలర్లు కూడా సరిపోవడం లేదు. ఫ్యాన్లు వేసిన వడగాలి రావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అత్యవసరమైతే బయటకు వచ్చిన సమయాల్లో కూడా ఎండ నుంచి రక్షణ పొందేందుకు గొడుగులు, టోపీలను ఆశ్రయిస్తున్నారు. మరో పక్క దాహార్తిని తీర్చుకోవడానికి శీతల పానీయాలు చెరుకు రసం, లస్సి జ్యూస్ లాంటివి సేవిస్తున్నారు. రోడ్డు పక్కన సోడా బండ్లకు భలే గిరాకీ ఉంటుంది. నీటి శాతం ఎక్కువగా ఉండే పుచ్చకాయలు, కీర దోసకాయలు, మజ్జిగ తీసుకుంటే వేసవి తాపం మరింత ఉపశమనం పొందవచ్చునని కొబ్బరి బొండాల నీరు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు.